




ఆర్ఎన్ఐ/2009/ 28733 స్థాపితం : 2003

# ఆంధ్రనాడు

తెలుగు దినపత్రిక

సంపుటి : 22 సంచిక: 305 తిరుపతి తేది : శుక్రవారం 07 నవంబర్ 2025 పేజీలు : 08 ధర : రూ.6 PUBLISHED FROM TIRUPATI, CHITTOOR, ANNAMAIAH, ANANTHAPUR DISRICTS




## ఈ నెల 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న రాష్ట్రపతి
- ఈ నెల 20, 21 తేదీల్లో రెండు రోజుల పాటు పర్యటన
- 20న తిరుచానూరు అమ్మవారిని, 21న శ్రీవారి దర్శనం
- ఆలయ సంప్రదాయం ప్రకారం ముందుగా వరాహస్వామి దర్శనం
- రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అధికారుల సమీక్ష

**న్యూఢిల్లీ - ఆంధ్రనాడు, నవంబర్ 6**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ నెల 21న ఆమె స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు. పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించు కుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు.

మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

# కళత్తూరులో కన్నీటి ప్రవాహం

- రాయల చెరువుకు గండి
- వేలాది మంది నిరాశ్రయులు

**కేవీబీపురం-ఆంధ్రనాడు, నవంబర్ 6**





తీవ్రమైన వర్షాల నేపథ్యంలో రాయల చెరువుకు గండి పడటంతో కేవీబీ పురం మండలంలోని కళత్తూరు దళితవాడ అంతా జలమయం అయ్యింది. గురువారం ఉదయం ఆరు గంటల సమయంలో ఒళ్లూరు గ్రామ పరిధిలో ఉన్న రాయల చెరువు గట్టు అకస్మాత్తుగా కూలిపోవడంతో చెరువు నీరు మహా ప్రవాహంలా ఉప్పొంగి లోతట్టు గ్రామాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రవాహం ఉదయం నుంచి సుమారు మూడు గంటలపాటు ఆరంభం నుంచి ఆగ్రహరూపం దాల్చింది. ప్రభావిత ప్రాంతమైన కళత్తూరు దళితవాడలోని దాదాపు వెయ్యికిపైగా కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయి. ఇళ్లలోని సామాగ్రి, జీవనాధారమైన ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, ఆవులు, ఎద్దులు వంటి పశువులు, ఇళ్లు, పంటధాన్యం పూర్తిగా నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాయి. చెరువు నీరు సుమారు 10 అడుగుల ఎత్తులో ప్రవహించడంతో గ్రామ మొత్తం భయానక వాతావరణాన్ని తలపించింది. ప్రజలు అప్రమత్తత ఉండటం వలన ప్రాణనష్టం తప్పింది. ఈ సంఘటన రాత్రి లేదా ఉదయం అత్యంత నిద్రావస్థలో జరిగి ఉంటే అపరిమిత ప్రాణనష్టం చోటుచేసుకునేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విపత్తులో కేవీబీ పురం ఎస్ఐ నరేష్ ప్రాణాలను పణంగా పెట్టి వరద ప్రవాహంలో చిక్కుకున్న పలువురిని సమయస్ఫూర్తితో రక్షించడం స్థానికులు ప్రశంసిస్తున్నారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం కళత్తూరుకు చేరుకుని పరిస్థితులను పరిశీలించి బాధితులను ఆదుకుంటామని, ఆస్తి నష్టాన్ని అంచనా వేసి తక్షణ నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ వీధుల్లో మట్టివంకరలు, ఇళ్లలోని ధ్వంసం, బతికే సాధనాలు పోయిన బాధితుల ఆర్తనాదాలు మనసును కలిచివేస్తున్నాయి. ఒక్కరాత్రిలో కట్టుబట్టలతో వీధిన పడిపోయామని బాధితులు వాపోయారు. జీవితం మళ్లీ ఎప్పటికీ నిలబడుతుందో తెలియదు అంటూ గ్రామస్తులు అధికారుల ముందు కన్నీరు మున్నీరయ్యారు. ప్రభుత్వం తక్షణమే పునరావాస కేంద్రాలు, తాత్కాలిక నివా సాలు, ఆహారం, దుస్తులు, పాలు, మందులు అందించి, పశుసంరక్షణ, విద్యుత్ పునరుద్ధరణలో చర్యలు వేగవంతం చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.









## మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే.. వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది

- డ్రగ్స్ కేసు నిందితుడు కొండారెడ్డితో జగన్ ఉన్న ఫొటోలు విడుదల
- ఫొటోలను మీడియాకు రిలీజ్ చేసిన హోంమంత్రి వంగలపూడి అనిత
- వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు
- కొండారెడ్డిని పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని జగన్‌కు ప్రశ్న
- రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ
- తప్పు చేస్తే ఏ పార్టీ వారినైనా వదిలిపెట్టేది లేదని అనిత హెచ్చరిక

**అమరావతి - ఆంధ్రనాడు, నవంబర్ 6**

ఏపీలో డ్రగ్స్ వ్యవహారంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఇటీవల డ్రగ్స్ వాడుతూ పోలీసులకు పట్టుబడిన వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డితో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కలిసి ఉన్న ఫొటోలను హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె వైసీపీ నేతలపై

- మిగతా 2లో..

# వన్ విజన్-వన్ డైరెక్షన్..

- ఇదే ప్రభుత్వ విధానం
- సమాచార క్రోడీకరణతో మెరుగైన పాలన
- ప్రభుత్వం అందించే పౌర సేవలకు రేటింగ్‌లు ఇస్తాం
- ఆన్‌లైన్ సేవల ద్వారా కార్యాలయాల చుట్టూ తిరిగే బాధలు లేకుండా చేయాలి
- కలిసి పని చేద్దాం... కలిసి విజయం సాధిద్దామని పిలుపు
- సాంకేతికతను వినియోగిస్తే ఖర్చులూ తగ్గించొచ్చు
- ఫైళ్ల క్లియరెన్సులో జాప్యం చేయొద్దు
- డేటా ఆధారిత పాలనపై సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు





**లండన్ -ఆంధ్రనాడు, నవంబర్ 6:**

రేపటి తరం భవిష్యత్ కోసం సరైన వేదికలను సిద్ధం చేయాల్సిన బాధ్యత పాలకులు, నేటి పారిశ్రామిక వేత్తల మీద ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు అన్నారు. ప్రతిష్టాత్మక ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరికి రెండు అవార్డులు అందించింది. డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డును నారా భువనేశ్వరి అందు కున్నారు. ప్రజాసేవ, సామాజిక ప్రభావం అంశాల్లో కీలకంగా పని చేసినందుకు గానూ ఈ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును ఆమె అందుకున్నారు. అలాగే హెరిటేజ్ ఫుడ్స్ కు ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు విభాగంలో ప్రకటించిన గోల్డెన్ పీకాక్ అవార్డును ఇదే వేదిక మీద అందుకున్నారు. మంగళవారం లండన్‌లో ఈ ప్రతిష్టాత్మక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..." ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ కార్పోరేట్ ప్రపంచానికి 35 ఏళ్ల సేవను పూర్తి చేసుకున్నందుకు అభినందనలు. ప్రతిష్టాత్మక సంస్థగా ఐవోడీకి ప్రపంచ వ్యాప్తంగా పేరు దక్కించు కుంది. ఇలాంటి సంస్థ నారా భువనేశ్వరి సేవలను గుర్తించడం చాలా సంతోషాన్ని స్తోంది. ఈ అవార్డు దక్కించుకున్న నారా భువనేశ్వరికి అభినందనలు. భారత్, యునైటెడ్ కింగ్‌డమ్ సుదీర్ఘమైన చారిత్రక బంధాన్ని బలోపేతం చేసుకుంటున్నాయి. ఈ ఏడాది జూలై 2025లో ఇరు దేశాల మధ్యా కుదిరిన ఆర్థిక, వాణిజ్య ఒప్పందం ఓ ముఖ్యమైన మైలురాయి. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు వంటి వాటిల్లో సహకారానికి ఆ ఒప్పందం బలమైన పునాది వేసింది. భారత్ తన 100 సంవత్సరాల

- మిగతా 2లో..



## 8న రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతి..

- ముఖ్యఅతిథిగా మంత్రి నారా లోకేశ్
- అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో రాష్ట్ర స్థాయి ప్రధాన ఉత్సవం
- ప్రభుత్వ నిర్ణయాన్ని వెల్లడించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- సామాజిక సంస్కర్తగా కనకదాసు సేవలకు గుర్తింపుగా నిర్ణయం

**అమరావతి - ఆంధ్రనాడు, నవంబర్ 6**

భక్త కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఈ వేడు కలను ఘనంగా జరపాలని నిర్ణయించినట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసిందని ఆమె వెల్లడించారు. రాష్ట్ర స్థాయి ప్రధాన ఉత్సవాన్ని అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆమె పేర్కొన్నారు. కేవలం ఒకచోటే కాకుండా, అన్ని జిల్లాల్లోనూ భక్త కనకదాస జయంతిని పండుగ వాతా వరణంలో నిర్వహించాలని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసినట్లు సవిత వివరించారు. భక్త కనకదాస ఒక సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా తన రచనలు, కీర్తనల ద్వారా సమా జంలో నెలకొన్న అసమా నతలు, కుల వ్యవస్థపై ప్రజల్లో చైతన్యం రగి లించారని కొనియాడారు. సామాజిక రుగ్మతల నిర్మూలనకు ఆయన చేసిన సేవలు ఎంతో ప్రశంసనీయమని అన్నారు. అటువంటి మహనీయుడి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం సంతోషంగా ఉందని ఆమె అభి ప్రాయపడ్డారు. గతేడాది కూడా అనంతపురంలో భక్త కనకదాస రాష్ట్ర స్థాయి జయంతిని నిర్వహించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.

## మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే..
# వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది

(మొదటిపేజీ తరువాయి)
తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "కూటమి ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ యువతను కాపాడే ప్రయత్నం చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం 'డ్రగ్స్ కావాలి బ్రో' అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు" అని హోంమంత్రి అనిత మండిపడ్డారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలోనే 'ఈగల్' వ్యవస్థను పటిష్ఠం చేశామని తెలిపారు. ఈ బృందాల పనితీరు వల్లే విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డాడని ఆమె వెల్లడించారు.

యూనివర్సిటీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కొండారెడ్డి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని ఆరోపించారు. ఇంతటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కొండారెడ్డిని జగన్ ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. "ఒక బాధ్యతాయుతమైన నాయకుడిగా జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? డ్రగ్స్ వాడే వారికి మీ పార్టీలో స్థానం కల్పిస్తారా?" అని ఆమె నిలదీశారు. తప్పు ఎవరు చేసినా, ఏ పార్టీకి చెందినవారైనా ఉపేక్షించేది లేదని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. డ్రగ్స్ వంటి మహమ్మారిని అరికట్టడంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, రాజకీయాలకు అతీతంగా చర్యలు ఉంటాయని అన్నారు.

# పత్తి రైతుల సమస్యలను పరిష్కరిచండి

### - కేంద్రానికి లేఖ రాసిన మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి - ఆంధ్రనాడు, నవంబర్ 6**



రాష్ట్రంలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు కోరారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు, ఆయన గురువారం లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కాపాస్ కిసాన్ యాప్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అందుబాటులోకి తీసుకువచ్చిన సిఎం యాప్‌తో అనుసంధానించడం వల్ల సాంకేతిక సమస్యలు తలెత్తడంతో రైతులు పత్తి విక్రయించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. తుఫాను కారణంగా పత్తి పంట తీవ్రంగా దెబ్బతినడంతో రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు పత్తిని విక్రయించాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాపాస్ కిసాన్ యాప్ నుంచి సిఎం యాప్‌కు రైతుల వివరాలు రియల్ టైమ్‌లో సమన్వయం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు తమ సమీపంలోని జిన్నింగ్ మిల్లుల్లో పత్తి విక్రయించేందుకు విధంగా మ్యాపింగ్ చేయాలన్నారు. ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 జిన్నింగ్ మిల్లులను ఒకే సారి కొనుగోళ్లు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాపాస్ కిసాన్ యాప్ కోసం గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని నియమించాలని కోరారు. వాతావరణ పరిస్థితుల కారణంగా తేమ శాతాన్ని 12 నుంచి 18 శాతం పత్తిని కోనుగోలు చేయాలన్నారు. వర్షానికి తడిసి రంగు మారిన పత్తిని కూడా తగిన ధర తగ్గింపులతో కొనుగోలు చేయాలని కోరారు. ఈ చర్యలపై రైతుల్లో ఏర్పడిన అసంతృప్తిని తగ్గించి, ఆర్థిక భరోసా కల్పిస్తాయని, సహజ విపత్తులతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్రం తక్షణ సహకారం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

**ఉల్లి రైతులకు ఆందోళన వద్దు**

రాష్ట్రంలో ఉల్లి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటందని వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు తెలిపారు. ఉల్లి ధరల పతనమైనప్పుడు రైతుల శ్రమ వృదా కాకుండా ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకంలో ఉల్లిని కొనుగోలు చేసిందని గురవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమయంలో రూ.18 కోట్ల విలువైన ఉల్లిని కర్నూలులో ప్రభుత్వం సేకరించిందని, ఇప్పటికే రూ.10 కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. మిగిలిన రూ.8 కోట్లను అతి త్వరలోనే రైతులకు అందజేస్తామన్నారు. మార్కెట్ జోక్యంతోనే ఆగకుంటా హెక్టారుకు రూ.50 వేల నష్టపరిహారం అందించాలని నిర్ణయం తీసుకుందని తెలిపారు.

# రాజకీయాల్లో తులసీ మొక్కల్లా ఎదగాలి

### - విద్యార్థి, యువజన విభాగ సమావేశంలో జగన్

**అమరావతి - ఆంధ్రనాడు, నవంబర్ 6**



రాజకీయాల్లో విద్యార్థులు, యువత తులసీమొక్కల్లా ఎదగాలని మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో వైసిపి విద్యార్థి, యువజన విభాగాల నాయకత్వంతో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం సోషల్ మీడియా యుగం నడుస్తోందని, ఇందులో యువత చురుకుగా పాల్గనాలని తెలిపారు. వారి చేతుల్లోనే భవిష్యత్ ఉందని, వారు ఎలా డిసైడ్ చేస్తే ప్రభుత్వం అలా నడుస్తుందని పేర్కొన్నారు. అలాగే సమాజంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. కల్మషం లేని రాజకీయ వ్యవస్థ విద్యార్థిదశ నుండే మొదలుకావాలని, అక్కడే సరైన బీజం పడాలని తెలిపారు. విద్యార్థులంతా జనరేషన్ జి తరంలో ఉన్నారని, భావితరానికి దిక్సూచి అవుతున్నారని పేర్కొన్నారు. ఒకటీ రెండు ఎన్నికల తరువాత అంతా రాజకీయాల్లోకి వచ్చేస్తారని, అందరికీ ఆదర్శంగా పాలన చేయాలని సూచించారు. క్యారెక్టర్‌తో నిలబడగలిగితేనే యువత రాజకీయాల్లో నెగ్గుకు వస్తుందని చెప్పారు. గత ప్రభుత్వంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు చేశామని, వారి భవిష్యత్ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రభుత్వ స్కూళ్లు నడుస్తున్నాయని చెప్పారు. వాటితో ప్రైవేటు స్కూళ్లు పోటీపడేలా అభివృద్ధి చేశామని, ప్రపంచంతో పోటీపడే కరికులం తయారు చేశామని అన్నారు. ఎడెక్స్‌తో ఒప్పందం గొప్ప విషయమని చెప్పారు. ఉన్నత విద్యారంగంలోనూ అనేక సంస్కరణలు చేశామని చెప్పారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేసి పిల్లలకు వైద్యవిద్యను దూరం పెట్టిందన్నారు. ఏటా రూ.1000 కోట్లు ఖర్చు చేస్తే ఐదేళ్లలో ఐదువేల కోట్లతో పది మెడికల్ కళాశాలలు పూర్తవుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆందోళన చేయడంతోపాటు కోటి సంతకాల సేకరణ చేశామని అన్నారు. ఈనెల 12న అసెంబ్లీ నియోజకవర్గాల్లో ర్యాలీలు నిర్వహించాలని, అన్నిటిలోనూ విద్యార్థి, యువత పాల్గనాలని కోరారు. ప్రతిచోటా వారి పాత్ర అత్యంత కీలకమని జగన్ అన్నారు. వైసిపి హయాంలో అదానీ డేటా సెంటర్ తీసుకొచ్చామని చెప్పారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు భూసేకరణ చేసి వేగంగా అన్ని అనుమతులు పొంది, పనులు కూడా చేశామని పేర్కొన్నారు. దీనికోసం రూ.900 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ఈ సమావేశంలో విద్యార్థి విభాగం అధ్యక్షులు పానుగంటి చైతన్య, జోనల్ వర్కింగు ప్రెసిడెంట్లు రవిచంద్ర, తోట రాంజీ, శ్రీవాత్సవ, చెవిరెడ్డి హర్షిత్, ప్రణయరెడ్డి, ఓబుల్‌రెడ్డి, నీలి ఆనంద్, నరేంద్రరెడ్డి తదితరులు పాల్గన్నారు.

# రాయలచెరువుకు గండి.. ముంపు మయమైన గ్రామాలు

### - బాధితులకు అండగా ఎమ్మెల్యే ఆదిమూలం



**కేవీబీపురం - ఆంధ్రనాడు, నవంబర్ 6**

కేవీబీపురం మండలంలోని పెద్ద రాయల చెరువుకు గండి పడి వరదనీరు పరిసర గ్రామాలపైకి విరుచుకుపడింది. గ్రామాలు నీటితో నిండిపోయి ప్రజలు ఒక్క సారిగా నిరాశ్రయులయ్యారు. ఈ పరిస్థితి గురించి సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెంటనే స్పందించారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి ముఖ్య అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సహాయక బృందాలతో కలిసి ఎమ్మెల్యే ఆదిమూలం గురువారం ముంపు ప్రభావిత గ్రామాలైన కళత్తూరు, పాతపాలెం అరుంధతి వాడలను సందర్శించారు. ప్రజలతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. వరదలో ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు ఆహార పదార్థాలతో పాటు ప్రమాదంలో చిక్కుకున్నవారిని సురక్షిత ప్రదేశాలకు తరలించి, తాత్కాలిక నివాస గృహాల్లో వసతి ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. చెరువు గండి వద్ద ఇరిగేషన్ అధికారులతో ప్రదేశాన్ని పరిశీలించి గండిని మూసేందుకు అత్యవసర పనులు చేపట్టాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి విపత్తు వచ్చినప్పుడు ప్రభుత్వం, ప్రజలు ఒకటే. బాధితులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయము. ప్రతి కుటుంబానికి కావాల్సినంత సహాయం అందుతుంది. ధైర్యంగా ఉండండి ప్రభుత్వం మీ పక్కనే ఉందని బాధితులకు ధైర్యం చెప్పారు. కళత్తూరు గ్రామంలో పరిస్థితులు అదుపులో కి వచ్చేంత వరకు అధికార యంత్రాంగం నిరంతర జాగ్రత్తలు తీసుకుంటూ ప్రాంతాల్లో వైద్య బృందాలు, అగ్నిమాపక, పోలీసు, వ్యవస్థలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అండగా నిలవాలని ఆదేశించారు.





# వన్ విజన్-వన్ డైరెక్షన్..

(మొదటిపేజీ తరువాయి)
స్వాతంత్ర్య దినోత్సవం నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్షిస్తోంది... ఆ దిశగా అడుగులు వేస్తోంది." అని సీఎం అన్నారు.

**మారుతున్న కాలానికి అనుగుణంగా విజన్ ఉండాలి**

"ప్రపంచంలో రకరకాల మార్పులు వస్తున్నాయి. దానికి అనుగుణంగా ప్రభుత్వాలు కానీ.. వివిధ సంస్థలు కానీ ప్రణాళికల్లోనూ మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉంది. భౌగోళిక, రాజకీయ మార్పులతోపాటు వాతావరణ సంక్షోభాలను అధిగమించాలి... టెక్నాలజీ విసిరే సవాళ్లను ఎదుర్కోవాలి. దీని కోసం దూరదృష్టి, పక్కా ప్లానింగ్ ఉండాలి. 1990లలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ భవిష్యత్తుపై సందేహాలు ఉన్నా... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బిల్ గేట్స్ ను ఆహ్వానించి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్‌ను స్థాపించేందుకు చొరవ తీసుకున్నాను. ఇప్పుడు, భారతీయులు, ప్రత్యేకించి తెలుగు వారు గ్లోబల్ ఐటీ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాలా వేగంగా విస్తరిస్తోంది. భవిష్యత్ అంతా ఏఐ చుట్టూ తిరిగే సూచనలే కనిపిస్తున్నాయి. దానికి అనుగుణంగా మనం ఆలోచనలు చేయాలి. దీనికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విధానాలను... ప్రణాళికలను రూపొందించుకుంటున్నాం. గూగుల్ తన అతిపెద్ద ఏఐ కేంద్రాన్ని అమెరికా వెలుపల విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తోంది. ఇది రాష్ట్రంలో ఇన్నోవేషన్స్, రీసెర్చ్, స్కిల్ డెవలప్ మెంట్ వంటి అంశాల అభివృద్ధికి దోహదపడుతుంది."అని ముఖ్యమంత్రి వివరించారు.

**టెక్నాలజీతో ప్రజలకు సేవలు**

టెక్నాలజీ అనేది ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి ఉపయోగపడేలా ఉండాలి. అలాగే టెక్నాలజీతో మెరుగైన సేవలు అందించేలా ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. మేం ఆ దిశగానే ప్రయాణిస్తున్నాం. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌ను తాకిన 'మొంథా' తుఫాను సమయంలో, సాంకేతికత-ఆధారిత, డేటా-డ్రివెన్ రియల్-టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ వల్ల ఖచ్చితమైన అంచనాలు రూపొందించాం. ప్రిడిక్టివ్ అనలిటిక్స్ ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించాం. పాలనను ప్రజలకు మరింత దగ్గర చేసేలా 700కు పైగా పౌర సేవలను నేరుగా వాట్సాప్ ద్వారా అందుబాటులోకి తెచ్చాం. భవిష్యత్ సవాళ్లను అధిగమించేలా...యువత నైపుణ్యం సాధించేలా విద్యా సంస్థలు, పారిశ్రామిక వర్గాలు, ప్రభుత్వం కలిసి పరస్పరం సహకరించుకోవాలి. ఏపీ ప్రభుత్వం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను స్థాపించాం. ప్రపంచ మార్పులకు అనుగుణంగా మార్పులు ఉండాలి. ప్రస్తుతం కేవలం 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' సరిపోదు... 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కూడా అవసరం. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం కేవలం ఒక్క సంవత్సరంలోనే 120 బిలియన్ డాలర్ల కొత్త పెట్టుబడులను ఆకర్షించింది. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ను ద్వారా దేశ లక్ష్యాలను కూడా ఏపీ పంచుకుంటోంది. కొత్త రాజధాని నగరం అమరావతిని బ్లూ-గ్రీన్ సిటీ నమూనాగా రూపొందించాం." అని సీఎం వివరించారు.

**క్లైమేట్ చేంజ్ ప్రపంచానికి అతిపెద్ద సవాలు**

"ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న వాతావరణ మార్పులు దేశాలను, పౌరులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ అంశం దీర్ఘకాలంలో పరిష్కరించుకునే సమయం మనకు లేదు. అత్యవసరంగా అన్ని దేశాలూ పనిచేయాల్సిన సమయం ఆసన్నమైపోయింది. ప్రతికూల వాతావరణాలతో పెనుముప్పు ఎదుర్కోనక ముందే మనం మేల్కోవాల్సి ఉంది. వసుధైక కుటుంబకం అనే భారతీయ భావనతో దేశాలన్నీ కలిసి పనిచేయాలి. దేశాలు, భాషలు, సంప్రదాయాలు వేరైనా అంతా కలిసి భూమిపైనే నివసిస్తున్నాం. భవిష్యత్ తరాలకు మెరుగైన పరిస్థితులను కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. దీనికి ప్రభుత్వాలు.. ప్రైవేటు రంగమూ కలిసి పనిచేయాలి.

అప్పుడే భావితరం సురక్షితం అవుతుంది. ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ నుంచి ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకున్న నారా భువనేశ్వరి, డాక్టర్ కృష్ణప్రసాద్ చిగురుపాటి, ప్రొఫెసర్ పీటర్ బోన్ ఫీల్డ్ , హర్ష్ బీనా ఝువేరీ లకు హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను". అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

# రెండేళ్లలో కీలక ప్రాజెక్టులు పూర్తి

### - ఉత్తరాంధ్ర జలవనరులపై మంత్రి నిమ్మల సమీక్ష

**అమరావతి - ఆంధ్రనాడు, నవంబర్ 6**



ఉత్తరాంధ్ర జిల్లాల్లోని కీలక ప్రాజెక్టులను రెం డేళ్లలో పూర్తిచేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసు కుంటా మని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై గురు వారం వెలగపూడి సచివాల యంలో అధికా రులు, కాంట్రాక్టు కంపెనీల ప్రతినిధులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. 2014-19 టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు చేపట్టిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులను సైతం జగన్ నిలిపేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. బిఆర్ఆర్ వంశధార, తోటపల్లి, వంశధార నాగావళి లింక్, జంఝావతి రిజర్వాయర్, హీరమండలం లిఫ్ట్, నాగావళి, చంపావతి, మహేంద్రతనయ, తారకరామతీర్థసాగర్, మద్దులవలస రిజర్వాయర్ వంటి కీలక ప్రాజెక్టులను పూర్తి చేసేలా యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్రలో 1.24 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి రావడంతోపాటు మరో 2.48 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమవుతుందని గుర్తించినట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజల రుణం తీర్చుకునేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, గత వైసిపి ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని విధ్వంసం చేస్తే కూటమి ప్రభుత్వం చివరి ఎకరం వరకూ సాగునీరు అందించేలా గాడిలో పెడుతున్నామని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో జలవనరులశాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఏపీ

### - తీర్చిదిద్దేందుకు శరవేగంగా చర్యలు
### - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**అమరావతి - ఆంధ్రనాడు, నవంబర్ 6**

రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం శరవేగంగా చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు తొలి సమావేశం సచివాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ స్టోరేజ్ రంగాల్లో అపారమైన అవకాశాలను కలిగి ఉందని విజయానంద్ వివరించారు. 974 కిలో మీటర్ల పొడవైన తీరప్రాంతం గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూలమని చెప్పారు. ఇప్పటికే కర్నూలులో 1 గిగావాట్ సామర్థ్యంతో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును ఏర్పాటు చేశామని తెలిపారు. విశాఖ సమీపంలోని పూడిమడక వద్ద ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఎన్‌జిఇఎల్) రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడితో 20 గిగావాట్ పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యంతో రోజుకు 1,500 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ప్రాజెక్టును రూపొందిస్తోందని పేర్కొన్నారు. దేశీయ ఉత్పత్తి పెరగడం వల్ల విదేశీ దిగుమతులు తగ్గి స్థానిక వినియోగం పెరుగుతుందని వివరించారు. నీతిఆయోగ్ సభ్యుడు, అడ్వయిజరీ బోర్డు ఛైర్మన్ వికె సరస్వత్ మాట్లాడుతూ బయోమాస్ విషయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. బయోమాస్ ఆధారంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి రైతుల ఆదాయాన్ని పెంచడంలో, ఉపాధి అవకాశాలు విస్తరించడంలో తోడ్పడుతుందని చెప్పారు. గ్రీన్ హైడ్రోజన్‌ను స్టీల్ ప్లాంట్లు, ఎరువుల పరిశ్రమలు, ఓడరేవుల్లో వినియోగించుకోవాలని సూచించారు. ఎపి గ్రీన్‌కో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డా. రామ్‌కుమార్ మాట్లాడుతూ కాకినాడలోని ఎన్ఎఫ్‌సిఎల్ ఎరువుల కర్మాగారాన్ని 1 మిలియన్ టన్నుల అమోనియా ప్లాంటుగా మార్పు చేశామని తెలిపారు. కాకినాడను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగబోయే సిఐఐ సదస్సులో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి పలు ఎంఓయూలు కుదరనున్నాయని వెల్లడించారు. హైడ్రోజన్ వ్యాలీ రోడ్‌మ్యాప్ 2025-29పై సభ్యకార్యదర్శి డి నారాయణరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో అడ్వయిజరీ బోర్డు సభ్యులు ఆర్‌కె మల్హోత్ర, డా ఆశిస్ లెలే, సుజిత్ పిళ్లై, జెకె శ్రీవాస్తవ తదితరులు సూచనలు చేశారు. నెడ్‌క్యాప్ ఛైర్మన్ కమలాకర్ బాబు, రాష్ట్ర ఐఅండ్‌ఐ కార్యదర్శి ఎన్ యువరాజ్, డిఎంఆర్ పాండా తదితరులు పాల్గన్నారు.

# కలికిరి సిఎచ్‌సిని సందర్శించిన డాక్టర్ ఆంజనేయులు



**కలికిరి, పీలేరు– ఆంధ్రనాడు, నవంబర్ 6:** డీ.సీ.హెచ్.ఎస్ డాక్టర్ ఆంజనేయులు కలికిరి సిఎచ్‌సిని సందర్శించి ఓపి ఐపి డెలివరీలు ఈహెచ్ఆర్ ఎన్టీఆర్ వైద్యసేవ ఏబీహెచ్ఏ ఎఫ్ఆర్ఎస్ ల్యాబ్ ఫార్మసీ లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్, డైట్ రికార్డులను గురువారం తనిఖీ చేశారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ , ఎన్టీఆర్ వైద్యసేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు. సానిటేషన్ సిబ్బందికి జీతాలు రాలేదని అడగగా, వెంటనే సానిటేషన్ కాంట్రాక్టర్‌తో మాట్లాడి సాయంత్రం లోపల వారికి జీతాలు జమ అవుతాయని తెలిపారు. కొత్త భవనంలో మాత–శిశు వైద్యసేవలు, ఎక్స్‌రే, ల్యాబ్ సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాత భవనం పునరుద్ధరణలో ఉండటంతో తాత్కాలికంగా ఓపి, ఐపి సేవలను కొత్త భవనంలో కొనసాగిస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు. పాము కాటు, కుక్క కాటుకు సంబంధించిన మందులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హార్ట్ అటాక్ రోగుల కోసం నలభై వేల రూపాయల విలువ చేసే టెనెక్టప్లేస్ ఇంజెక్షన్ అందుబాటులో ఉందని, గుండె నొప్పి వచ్చినప్పుడు ఈసీజీ తీసి అవసరమైతే వైద్యులు ఆ ఇంజెక్షన్ ఇస్తారని తెలిపారు. ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వై. పవన్ కుమార్, డాక్టర్ ఉదయకిరణ్, డాక్టర్ ఆశాలత, డాక్టర్ సిమ్రన్, ఇన్‌చార్జ్ హెడ్ సిస్టర్ వనజమ్మ, ఫార్మసిస్ట్ మొయినుద్దీన్, రేడియోగ్రాఫర్ వెంకటరమణ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాల పరిశీలన



**పీలేరు, పీలేరు– ఆంధ్రనాడు, నవంబర్ 6 :** 2026 మార్చిలో జరగనున్న పదవ తరగతి పరీక్షల కోసం ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు ఫర్నిచర్, తాగునీరు, బాత్రూములు, తరగతులలో ఫ్యాన్లు మొదలైనవి సక్రమంగా ఉన్నాయో లేదో తెలుసుకునేందుకు అధికారులు పర్యవేక్షణ చేపట్టారు. జిల్లా కేంద్రం రాయచోటికి చెందిన ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కే.శ్రీనివాసరాజు, మదనపల్లి ఉప విద్యాశాఖ అధికారి వై. లోకేశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ రవికుమార్, పరీక్షల విభాగ సిబ్బంది నాగరాజు మండలంలోని పలు పరీక్షా కేంద్ర పాఠశాలలను పరిశీలించారు. వీరు విద్యార్థులతో మాట్లాడి, పరీక్షల సమయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత ప్రధానోపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.ప్రేమరాణి, రేణుకాదేవి, జైపాల్ రెడ్డి బాబు, శివశంకరయ్య పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానిది దగా పాలన

## - చింతల రామచంద్రారెడ్డి




**పీలేరు – ఆంధ్రనాడు, నవంబర్ 6 :** వాల్మీకిపురం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను దగా చేస్తోందని పీలేరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ పీఏసీ సభ్యుడు చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం వాల్మీకి పురంలో జరిగిన వైసీపీ మండల స్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి పాలకులు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి కేవలం డైవర్షన్ పాలిటిక్స్, వైసీపీ శ్రేణులపై వేధింపులు, తప్పుడు కేసులు అక్రమ అరెస్టులతో పాలన సాగిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని వేధింపులకు గురి చేయడంలో చూపుతున్న శ్రద్ధను కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం చూపడం లేదన్నారు. లిక్కర్ కుంభకోణంలో ఏ ఒక్క ఆధారం చూపలేకపోయినప్పటికీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అక్రమంగా నిర్బంధించి వేధించారని, కూటమి ప్రభుత్వ పెద్దల అండదండలతో మొలకలచెరువులో తంబళ్లపల్లెలో టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డి కల్తీ మద్యాన్ని తయారు చేస్తూ తెలుగు రాష్ట్రాలతోపాటు, పొరుగు రాష్ట్రాల్లోనూ సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. రైతులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజల దృష్టిని మరల్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్ తో కూటమి ప్రభుత్వం కాలం వెళ్లదీస్తోందన్నారు. ఈ నేపథ్యంలోనే వైసీపీ పాలనలో అప్పటి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెచ్చిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో పేదలు, గ్రామీణ ప్రజల పిల్లలకు వైద్య విద్యను కూటమి ప్రభుత్వం దూరం చేస్తూ దగా చేస్తోందన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చర్యల పట్ల ప్రజా సంఘాలు, ప్రజలు కూడా తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారని, వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి ఉద్యమాన్ని సాగిస్తోందన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి మాజీ సభ్యుడు చింతల శివానందరెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు పులి శివారెడ్డి, బీసీ విభాగం అధ్యక్షుడు నీళ్ల భాస్కర్, పంచాయ తీరాజ్ విభాగం అధ్యక్షుడు బిడ్డల కేశవరెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, జిల్లా టెలికం సభ్యుడు నిర్దాల శ్రీధర్ రాయల్, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నరసింహులు, వైస్ ఎంపీపీ కిరణ్ కుమార్, మైనారిటీ విభాగం జిల్లా కార్యదర్శి కువైట్ ఇబ్రహీం, మండల కో– ఆప్షన్ సభ్యుడు మహబూబ్ బాషా, న్యాయ విభాగం అధ్యక్షుడు అశోక్ కుమార్ రెడ్డి, నాయకులు సురేష్ కుమార్ రెడ్డి, రవీంద్రారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, రమేష్, రాజబాబు, రఘు, చికెన్ మస్తాన్, సైపుల్ల, టైలర్ బాష,జాకీర్, సమీ,చలపతి, శ్రీనివాసులు, శేఖర్ నాయుడు,అల్లీ,అమిన్ పీర్, రాయుడు, ఎల్లారెడ్డి, నరసింహారెడ్డి, సుధాకర్, విశ్వనాథ్, రాజేష్, శివ, చంద్ర, మదనమోహన్ రెడ్డి, నగేష్, షామీర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వాలు కూలిపోతాయి

- మెడికల్ కళాశాల పీపీపీ విధానాన్ని రద్దు చేయాలి
- విద్యార్థులకు ఇచ్చిన హామీలకే పరిమితమా, అమలు చేసేది ఏమైనా ఉందా నారా లోకేష్?
- పెండింగ్లో ఉన్న 6400 కోట్లు ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి
- ప్రభుత్వ వసతు గృహాలలో మౌలిక వసతులు కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలం
- విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఎన్డీఏ సర్కార్ వైఫల్యం
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చిత్తూరులో 16వ రోజు బస్సు జాత
- రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డిమాండ్



**మదనపల్లి –ఆంధ్రనాడు, నవంబర్ 06:** ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న బస్సు యాత్ర 16వ రోజు చేరుకున్న సందర్భంగా మదనపల్లి పట్టణంలో ఉన్న జి.ఆర్.టి పాఠశాల ప్రాంగణంలో అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాధవ్ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించడం జరిగింది.ఈ బహిరంగ సభలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వలరాజు, నాసర్ జి,రాష్ట్ర సహాయ కార్యదర్శి,మస్తాన్ నాగభూషణం,ఆంధ్ర యూనివర్సిటీ కార్యదర్శి అభి మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు కృష్ణప్ప, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విద్యార్థులకు అనేక హామీ ఇచ్చి మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద విద్యార్థుల కష్టాలు తీరుస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీ ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని కూటమి ప్రభుత్వం పైన మండిపడ్డారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే నెల రోజుల్లో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ ఆ హామీ దాదాపు ఒకటిన్నర సంవత్సరం ప్రభుత్వ పరిపాలన పూర్తవుతా ఉన్నా నేటికీ కేవలం హామీగానే మిగిలిపోయింది తప్ప అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో తుతు మంత్రంగా విడుదల చేసి అవి పేపర్ ప్రకటనలకే పరిమితమయ్యాయని మండిపడ్డారు.రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ చేసిందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గగ్గోలు పెట్టిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత 100% మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైనటువంటి వసతులు లేక సరైనటువంటి ఆహారం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హాస్టల్స్ లో విద్యార్థులకు సరిపడ గదులుగాని బాత్రూములు గాని లేవన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యను దూరం చేసే విధంగా వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ 77 తీసుకుని వస్తే మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే వందరోజుల్లో రద్దు చేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ నేడు ఒకటిన్నర సంవత్సరం పూర్తవుతా ఉన్న జీవో నెంబర్ 77 రద్దు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న టీచర్ లెక్చరర్ ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.. రాష్ట్రంలో విద్యార్థులకు హాస్టల్లో మౌలిక వసతులు లేక మరణిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వాటిని అభివృద్ధి చేయడంలో ఏమాత్రం కూడా పట్టించుకోలేదని హెచ్చరించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి న్యాయం చేయకుండా రాష్ట్రానికి నేనే ముఖ్యమంత్రి అన్నట్టు విదేశాలు తిరుగుతూ విద్యారంగాన్ని పూర్తిగా నీరుగారిస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వాలు కూలిపోయిన చరిత్ర రాష్ట్రంలో ఉందని గుర్తు చేశారు. నేడు కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలు పరిష్కరించకపోతే కూటమి ప్రభుత్వాన్ని కూలగొట్టేందుకు విద్యార్థులు అగ్ర భాగాన నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతపురంలో ఈనెల 12వ తేదీ ముగింపు సభ నిర్వహిస్తామని ఈ సభ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీలకు గ్రామీణ విద్యార్థులు ఎంపిక



**రామకుప్పం– ఆంధ్రనాడు, నవంబర్ 6 :** రామకుప్పం మండల కేంద్రంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్టులో అనిగనూరు జిల్లా పరిషత,పా ఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారని మాజీ సర్పంచ్ రామమూర్తి తెలిపారు జిల్లా స్థాయికి ఎంపికైన కార్తీక్ , ఉదయ్ శ్రీ, రమ్యశ్రీ లను పాఠశాల అధ్యాపక బృందం, గ్రామస్తులు వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆదిశేషయ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బీరప్ప ఇంకా పలువురు పాల్గొన్నారు

# డిప్యూటీ సీఎం పర్యటనపై ఎమ్మెల్యే సమీక్ష



**పలమనేరు– ఆంధ్రనాడు, నవంబర్ 06 :** ఈనెల 9వ తేదీ చిత్తూరు జిల్లాలోని పలమనేరులో జరగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి గురువారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అటవీ మరియు పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమావేశమై చర్చించారు. 9వ తేదీ ఆదివారం డిప్యూటీ సీఎం తిరుపతి నుంచి పలమనేరుకు చేరుకున్న అనంతరం షెడ్యూల్ మేరకు చేపట్టనున్న కార్యక్రమాల వివరాలను అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆరోజు ఉదయం 10 గంటలకు ముసలిమడుగు సమీపంలోని హెలిపాడ్ వద్దకు చేరుకున్న అనంతరం డిప్యూటీ సీఎంకు గజమాలతో స్వాగత ఏర్పాట్లు ఉంటాయని ఎఫ్ఆర్వో నారాయణ వివరించారు. అనంతరం శిలాఫలకం ప్రారంభోత్సవం ఎలిఫెంట్ ఎన్క్లోజర్స్ లో ఏనుగుల విన్యాసాలు వీక్షించిన తర్వాత మావటిలు సిబ్బందితో పవన్ కళ్యాణ్ చర్చిస్తారు. అక్కడినుంచి ఎలిఫెంట్ క్రాల్ సందర్శన, అకిరామియా ప్లాంట్ లో చెట్లు నాటడం జరుగుతుందని తెలిపారు. తద నంతరం రైతులతో రచ్చబండ కార్యక్రమం, చివరగా అన్ని శాఖల అధికారులతో సమీక్ష చేయనున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని అధికారులు విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఇలా ఉండగా నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పెండింగ్ పనులకు సంబంధించి ఏదేని సమాచారం ఉంటే అధికారులు తెలియజేస్తే డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్తానని ఆయన వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ జిల్లా మరియు నియోజకవర్గ అధికారులు పాల్గొన్నారు.



# మానవతా సేవే రెడ్ క్రాస్ ధ్యేయం

## - రక్త నిధి ఏర్పాటుకు చర్యలు, పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం
## - అన్నమయ్య జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి వెల్లడి

**రాయచోటి, పీలేరు– ఆంధ్రనాడు, నవంబర్ 6:** మానవతా సేవే రెడ్ క్రాస్ ధ్యేయమని, సభ్యులందరూ సేవా భావంతో పనిచేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనమయ్య జిల్లా శాఖ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లో ఉన్న రెడ్ క్రాస్ కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అన్నమయ్య జిల్లా శాఖ మొదటి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో త్వరలో రక్త నిధిని ఏర్పాటు చేయబోతున్నామన్నారు. సభ్యులు వారి వారి ప్రాంతాలలో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రెడ్ క్రాస్ సభ్యులందరూ సహాయ కార్యక్రమాల్లో పాల్గొనేలా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సామాజిక సేవ చేయాలనే ప్రతి ఒక్కరు రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని తీసుకోవాలన్నారు. సభ్యులందరూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా చేపట్టాలన్నారు. కరుణ, నిబద్ధతతో మానవ సేవ" అనే రెడ్ క్రాస్ ధ్యేయాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అందరి సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అన్నమయ్య జిల్లా శాఖను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ధీరజ్ కునుబిల్లి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డి ఆర్ ఓ మధుసూదన్ రావు లను గౌరవ సూచికంగా కలిసి రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవల గురించి వారికి తెలియజేశారు. అనంతరం వారికి పుష్ప గుచ్ఛమిచ్చి శాలువులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా షరీఫ్, ట్రెజరర్ వేణుగోపాల్, సభ్యులు మడితాటి నరసింహారెడ్డి, డాక్టర్ మహేశ్వర రాజు, డాక్టర్ సుధాకర్ రెడ్డి, డి ఆర్ జగదీష్ , ఐపీఎల్ క్రికెట్ ప్లేయర్ (సీఎస్కే) హరి శంకర్, అంతర్జాతీయ ఫెన్సింగ్ చాంపియన్ కుమారి బేబీ తదితరులు పాల్గొన్నారు.





# ముస్లిం ఐక్య వేదిక గౌరవ సలహాదారులుగా డాక్టర్ ఎస్కె బాషా

### - జాతి ఐక్యతకు, అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ



**మదనపల్లి–ఆంధ్రనాడు, నవంబర్ 6 :** ముస్లిం ఐక్య వేదిక అన్నమయ్య,కడప జిల్లాల గౌరవ సలహా దారులుగా డాక్టర్ ఎస్ కె బాషాను నియమించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ పులి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిమ్స్ ఐక్యతకు, అభ్యున్నతికి కృషి చేయాలని,ముస్లిం ఐక్య వేదిక పురోభివృద్ధి కి కృషి చేయాలని కోరారు. ఈ సందర్బంగా డాక్టర్ ఎస్ కె బాషా మాట్లాడుతూ తన పై నమ్మకంతో ముస్లిం ఐక్య వేదిక అన్నమయ్య కడప జిల్లాల గౌరవ సలహా దారులుగా అవకాశం ఇవ్వడం పై రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ పులి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్,రాష్ట్ర అధికార ప్రతినిధి ఖలీల్ సయ్యద్,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాసుమ్ పులి, కడప జిల్లా అధ్యక్షులు ఖాజా, కార్మిక విభాగం అధ్యక్షులు ఇమామ్ బాషా లకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.జాతి ని ఐక్యం చేయడానికి అలాగే విద్య, వైద్యం,రాజకీయ, సామజిక రంగాల్లో ముస్లిం సోదరులను చైతన్య పరిచి ముందుకు నడిపించ డానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు.ముస్లిం మధ్య పరస్పరం వున్న ఎడబాటును దూరం చేసి, అందరిని దగ్గర చేయడమే తమ ఆశయం అన్నారు. ఈ కార్యక్రమం లో మదనపల్లి నియోజకవర్గం అధ్యక్షులు ముబారక్,పట్టణ అధ్యక్షులు బావాజీ, నియోజకవర్గ సలహా దారులు ఖాదర్ బాషా పాల్గొన్నారు.

# మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలి



**పలమనేరు– ఆంధ్రనాడు, నవంబర్ 06:** స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి చైర్మన్, అధికారులు కలిసి కట్టుగా కృషి చేయాలని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి కోరారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో గురువారం మార్కెటింగ్ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్నతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ శాఖ డిఈఈగా కొత్తగా విధుల్లో చేరిన జివిస్ వినోద్ కుమార్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ... అధికారులు పాలకవర్గంతో కలిసి సమన్వయంతో పనిచేసి పలమనేరు వ్యవసాయ మార్కెట్ ను అన్ని విధాలా అభివృద్ధి చేయాలన్నారు. త్వరలోనే పట్టణ సమీపంలోని కేటల్ ఫామ్ వద్ద 33 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటయ్యేలా చూడాలన్నారు. ఇక మార్కెట్లో అభివృద్ధి పనులకు సంబంధించి ఏదైనా సమస్యలు,నిధులు అవసరమున్న ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తాను పరిష్కరిస్తానన్నారు. కనుక మార్కెట్ కమిటీ అభివృద్ధిలో అధికారులు మరియు పాలకవర్గం ఏమాత్రం రాజీ పడకుండా వీలైనంత త్వరగా మెరుగైన సౌకర్యాలతో కూడిన మార్కెట్ ను రైతులకు అందుబాటులోకి తెద్దామని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ సంజీవ్ కుమార్, సైట్ ఇంజనీర్ గౌస్, సిబ్బంది ఉన్నారు.

# వెంకటప్పనాయుడు చెరువు మొరవను పరిశీలించిన ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు కలెక్టరేట్ – ఆంధ్రనాడు, నవంబర్ 6:** చిత్తూరు రూరల్ మండలం వెంకటప్ప నాయుడు చెరువు మొరవ నీటి ప్రవాహాన్ని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పరిశీలించారు. గురువారం కురిసిన వర్షానికి వెంకటప్ప నాయుడు చెరువు నిండి మొరవ నీరు ఉధృతిగా ప్రవహించడంతో మధ్యలో పంట పొలాలు మీదుగా ఏనుగుంటపల్లి గ్రామంలో నివాసాల వద్దకు చేరింది. మార్గమధ్యంలో రహదారులపై నీరు ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. దీంతో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గురువారం సాయంత్రం వెంకటప్ప నాయుడు చెరువు మొరవను పరిశీలించారు. నీటి మునిగిన పంట పొలాలను, దారులను పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. మొరవనీరు పంట పొలాలు, ఇళ్లలోకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఇరిగేషన్ డీఈ కృష్ణమూర్తి, తెదేపా నాయకులు కాజూరు బాలాజీ, జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కీలుబొమ్మగా మారిన ఈసీఐ : వైఎస్ షర్మిల

**అమరావతి – ఆంధ్రనాడు, నవంబర్ 6:** కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పుడు స్వయం ప్రతిపత్తి సంస్థ కాదని, బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారిందని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మోడీ మోసం మీద, ఎన్నికల సంఘం దగాపై రాహుల్ గాంధీ హైడ్రోజన్ బాంబు పేల్చారన్నారు. ఈ దొంగ ఓట్లు లేకుంటే కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలిచేది అని చెప్పారు. ఎన్నికల సంఘం తన బాధ్యతను విస్మరించి బిజెపి పక్షాన పనిచేస్తోందని మండిపడ్డారు.ఓటర్ జాబితా, సిసిటివి ఫుటేజ్, డిజిటల్ డేటా వంటి ఆధారాలు ఇవ్వకుండా ఎన్నికల సంఘం దాచి పెడుతోందని తెలిపారు. బిజెపికి ఎన్నికల సంఘం మరో ఆర్ఎస్ఎస్ వంటి వ్యవస్థ అని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేపట్టిన 'ఓట్ చోర్ – గద్దీ చోర్' ప్రచారానికి ప్రజలు విశేష స్పందన చూపారని చెప్పారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 17.65 లక్షల మంది ప్రజలు సంతకాలు చేసి ఈ ఉద్యమానికి మద్దతు తెలిపారని వివరించారు. ఈ సంతకాలను డిల్లీకి పంపిస్తున్నామని చెప్పారు.

# విద్యార్థులకు 'శక్తి' భద్రతా కవచం

### - డ్రగ్స్ పోక్సో నేరాలపై అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాలతో శక్తి టీమ్ చైతన్యం



**రాయచోటి, పీలేరు– ఆంధ్రనాడు, నవంబర్ 06:** యువత భవిష్యత్తు, భద్రత లక్ష్యంగా గురువారం జిల్లా వ్యాప్తంగా, అన్న మయ్య పోలీసులు బృహత్తర కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ధీరజ్ ఆదేశాల మేరకు, శక్తి టీమ్ బృందాలు పాఠశాల, కళాశాల విద్యార్థులకు ప్రస్తుత చట్టాలు, సామాజిక నేరాలపై సమగ్ర అవగాహన కల్పించాయి.

**మైనర్ డ్రైవింగ్‌పై తీవ్ర హెచ్చరిక**

రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూనే, మైనర్లు వాహనాలు నడపడం తీవ్ర నేరమని శక్తి టీమ్ స్పష్టం చేసింది. మైనర్లకు వాహనం ఇచ్చిన తల్లిదండ్రులు లేదా వాహన యజమానులపై కఠిన కేసులు నమోదు చేయడంతో పాటు, వారి డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేసేలా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

**మాదక ద్రవ్యాల నియంత్రణ**

డ్రగ్స్ వల్ల యువత జీవితాలు, ప్రవర్తన చెడిపోయే ప్రమాదాన్ని వివరించారు. ఈ విషయంలో పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని, సమాచారం ఇవ్వాలని కోరారు.

**శక్తి యాప్‌తో తక్షణ రక్షణ**

విద్యార్థినులు, సాధారణ పౌరులు ఆపదలో ఉన్నప్పుడు తక్షణమే పోలీసు సహాయం పొందేందుకు ఉద్దేశించిన శక్తి యాప్ ఉపయోగించే విధానాన్ని, దాని ప్రయోజనాలను బృందాలు వివరించాయి.

**పోక్సో చట్టం**

బాలల భద్రతకు సంబంధించిన పోక్సో చట్టం, మహిళల పట్ల జరిగే నేరాలు, సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పించడం జరిగింది. ఎలాంటి ఆపద వచ్చినా భయ పడకుండా, ధైర్యంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. విద్యార్థులు చట్టాలపై, తమ హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండటం అత్యవసరం అని తెలిపారు. ఆపదలో ఉన్నప్పుడు సంప్రదించాల్సిన అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ల వివరాలు తక్షణ సహాయం (అన్ని అత్యవసర పరిస్థితులు) 112. సైబర్ నేరాలకు 1930, మహిళా హెల్ప్‌లైన్ అండ్ బాల్య వివాహాలు: 181, పిల్లల రక్షణ 1098, డ్రగ్స్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు కాల్ చేయాలని సూచించారు.



# అధ్వానంగా చిత్తూరు ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు

### - రోడ్లపై నిలిచిన వర్షపు నీరు



**చిత్తూరు కలెక్టరేట్ – ఆంధ్రనాడు, నవంబర్ 6 :** చిత్తూరు ఆర్టీసీ బస్టాండ్‌లోని రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. రోడ్లు దెబ్బతిని పెచ్చులు పెచ్చులుగా పగులు ఏర్పడి గుంతల మయంగా తయారైంది. ప్రతి రోజూ పదుల సంఖ్యలో ఈ రోడ్డుపై బస్సులు, కారులు, ఇతర వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో ఈ గుంతలు మరింత అద్వానంగా తయారవుతున్నాయి.

ద్విచక్ర వాహనదారులు ఆటోలు ఏమాత్రం ప్రమాదవశాత్తు గంతులో దిగిందంటే చిన్నపాటి నుంచి పెద్ద పార్టీ ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఇదివరకే పలువుల ద్విచక్ర వాహన చోదకులు ఈ గుంతలో పడి స్వల్పకాయలతో బయటపడినట్లు ఇక్కడి ఆటో సిబ్బంది చెబుతున్నారు. దీనికి తోడు ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల రోడ్లు మరింత అద్వానంగా తయారైంది అసలే అపరిచిత వాతావరణంలో ఉన్న బస్టాండ్ పరిసర ప్రాంతాలలో వర్షపు నీరు నిల్వ ఉండడంతో మరింత అద్వానంగా ఉంది. ఎక్కడ చూసినా వర్షపు నీటి నెలలు దర్శనమిస్తోంది. మరోపక్క ఆర్టీసీ బస్టాండ్ వెనుక వైపు నుంచి ప్రవేశద్వారం వద్ద కూడా పెద్ద కుంటలా వర్షం నీరు నిల్వ చేరింది. దీంతో బస్టాండ్ కి వెళ్లే కొంత ఇబ్బందికి గురవుతున్నారు అలాగే వాహన చోదకులు సైతం బస్టాండ్ లోపల బయట పరిసర ప్రాంతాలలో వెళ్ళడానికి రోడ్లు అద్వానంగా ఉండటంతో పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి వేయడంతో పాటు పరిసర ప్రాంతాలలో వర్షపు నీరు నిలూ లేకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.






# ఆస్ట్రోనాట్ అభ్యర్థిగా కైవల్య రెడ్డి ఎంపిక



**నిడదవోలు – ఆంధ్రనాడు, నవంబర్ 6:** అమెరికా లోని ఫ్లోరిడాకు చెందిన అంతరిక్ష పరి శోధన సంస్థ టైటాన్స్ స్పేస్ ఇండిస్టీస్ 2029లో చేపట్టబోయే అంతరిక్షయాత్రలో పాల్గొనేందుకు ఆస్ట్రోనాట్ అభ్యర్థిగా తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన కైవల్యరెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు తమకు సమచారం వచ్చినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆస్ట్రోనాట్ అభ్యర్థి ఎంపిక ప్రక్రియ చాలా క్లిష్టతరమైనదని, కఠినమైన ఇంటర్వ్యూ ప్రక్రియ అనంతరం ఆమె ఎంపికైనట్లు తెలిపారు. టైటాన్ స్పేస్ ఇండిస్టీస్ నాలుగేళ్ల కఠినమైన ఆస్ట్రోనాట్ శిక్షణను కైవల్యకు అందించనున్నారు. నాసాలో మూడు దశాబ్దాల అనుభవం కలిగిన, 224 రోజులు అంతరిక్షంలో గడిపి, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కమాండర్‌గా ఆరు నెలలు సేవలందించిన నాసా వెటరన్ ఆస్ట్రోనాట్ టిఎస్ఐ ఛీఫ్ ఆస్ట్రోనాట్ విలియం బిల్‌మెక్ ఆర్థర్, బ్రెజిల్ తొలి వ్యోమగామి టిఎస్ఐ డిప్యూటీ ఛీఫ్ ఆస్ట్రోనాట్ మార్కోస్ పోంటెస్, వంటి అంతర్జాతీయ నిపుణుల మార్గదర్శకత్వంలో శిక్షణ పొందనుందన్నారు. తనను ఆస్ట్రోనాట్ అభ్యర్థిగా ఎంపిక చేసిన టైటాన్స్ స్పేస్ ఇండిస్టీస్‌కు కైవల్య రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో దేశం గర్వించదగిన వ్యోమగామిగా, ఖగోళ శాస్త్రవేత్తగా సేవలందిస్తానని ఆమె తెలిపారు.

# మాలేపాటి కుటుంబానికి అండగా ఉంటాం



**నెల్లూరు– ఆంధ్రనాడు, నవంబర్ 6:** మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి నారా లోకేష్ భరోసానిచ్చారు. నెల్లూరు జిల్లా దగదర్తిలోని మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబసభ్యులను గురువారం లోకేష్ పరామర్శించారు. అనంతరం మాలేపాటి సుబ్బానాయుడు, మాలేపాటి భానుచందర్ నాయుడు చిత్రపటాలకు మంత్రులు లోకేష్, ఎన్ఎండి ఫరూక్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ%ా% మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్ వంటి నాయకులను కోల్పోవడం బాధాకారమన్నారు. మండలపార్టీ అధ్యక్షుడుగా, రాష్ట్ర ఆగ్రోస్ ఇండిస్టీస్ కార్పొరేషన్ చైర్మన్‌గా, నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా సుబ్బానాయుడు సేవలు అందించారన్నారు. పార్టీ పట్ల నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేశారని కొనియాడారు. సుబ్బానాయుడు అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకుని, ఆసుపత్రికి వెళ్లి పరామర్శించానని, దురదృష్టవశాత్తు ఆయన మరణించారని, ఇది బాధాకరమన్నారు. ఎంపిలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు, ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## గగన్ యాన్‌కు

# రెడీ అవుతున్న భారత్




**బెంగళూరు, ఆంధ్రనాడు, నవంబర్ 6:** భారత అంతరిక్ష చరిత్రలో అపూర్వ ఘట్టానికి నాంది పలకనున్నారు. ఆరు దశాబ్దాల భారత అంతరిక్ష పరిశోధనల్లో అత్యంత ముఖ్యమైన ఘట్టం మొదలు కాబోతోంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఎాఖీూ చేపట్టిన మానవ సహిత అంతరిక్ష మిషన్ గగనయాన్ ప్రాజెక్టులో తొలి అడుగు వచ్చే నెలలోనే పడబోతోంది..డిసెంబర్‌లో జరగనున్న మిషన్ ఈ దిశలో మొదటి ముఖ్యమైన అడుగు. ఈ ప్రయోగంలో వ్యోమిత్రఅనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హ్యూమనాయిడ్ రోబోను స్పేస్‌లోకి పంపనున్నారు.కొన్ని సంవత్సరాలుగా మన పరిశోధన సంస్థలు ఈ ఈ స్పేస్ రోబో ను రూపొందించాయి. ఈ మిషన్‌లో ఎన్విరాన్‌మెంట్ కంట్రోల్ సిస్టమ్, అవియానిక్స్, సేఫ్టీ ప్రోటోకాల్‌లు, లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లు వంటి భాగాలను అసలు అంతరిక్ష పరిస్థితుల్లో పరీక్షించనున్నారు. వ్యోమిత్ర స్పేస్ ఫ్లైట్ సేకరించే డేటా, భవిష్యత్తులో మానవ యాత్రల భద్రతా ప్రమాణాల కోసం కీలకంగా ఉపయోగపడుతుంది.గగనయాన్ మిషన్ భారత అంతరిక్ష చరిత్రలో కొత్త యుగాన్ని ప్రారంభించబోతోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన క్రూస్ మాడ్యూల్, సర్వీస్ మాడ్యూల్, ఎస్కేప్ సిస్టమ్ వంటి కీలక టెక్నాలజీలను పరీక్షిస్తోంది. దీని లక్ష్యం ? భారతీయ వ్యోమగాములను భవిష్యత్తులో భూమి చుట్టూ కక్ష్యలోకి పంపి, సురక్షితంగా తిరిగి తీసుకురావడం.వ్యోమిత్ర ఫ్లైట్ విజయవంతమైతే, భారత్ మానవ అంతరిక్ష యాత్రకు సాంకేతికంగా సిద్ధమవుతుంది. ఇది మన ఎాఖీూ ధృఢ సంకల్పానికి ప్రతీక. స్వదేశీ రాకెట్ ఇంజినీరింగ్, స్పేస్ రోబోటిక్స్, లైఫ్ సపోర్ట్ టెక్నాలజీలు వంటి రంగాల్లో మనం ఎంత పురోగతి సాధించామో ఈప్రయోగం ద్వారా భారత్ ప్రపంచానికి చాటనుంది. ఇప్పటివరకు ఈ స్థాయికి చేరుకున్న దేశాలు కేవలం అమెరికా, రష్యా, చైనా మాత్రమే. గగనయాన్ ద్వారా భారత్ ఆ జాబితాలో చేరడం, శాస్త్రసాంకేతిక రంగంలో మైలురాయిగా నిలుస్తుంది.భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రస్తుతం తన చరిత్రలోనే అత్యంత విస్తృతమైన ప్రణాళికను అమలు చేస్తోంది. 2026 మార్చి నాటికి ఏడు కీలక మిషన్‌లను పూర్తి చేయడం, అలాగే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా పెట్టుకున్న ఐదేళ్లలో 50 రాకెట్ లాంచ్‌లు అనే విజన్ సాధించడం ఈ వ్యూహం యొక్క ప్రధాన భాగం. ఈ ప్రణాళికలో కేవలం రాకెట్ ప్రయోగాల సంఖ్య పెరగడం మాత్రమే కాదు మానవ అంతరిక్ష ప్రయాణం, భారత స్పేస్ స్టేషన్ నిర్మాణం,దీర్ఘకాల మిషన్‌లు వంటి కొత్త దిశల్లోనూ ఇస్రో పయనించనుంది.చంద్రయాన్ సక్సెస్ చేసి.. మంగళయాన్‌ను విజయవంతం చేసిన భారత్.. తన గగనయాన్ ప్రాజెక్టు తర్వాత మరో భారీ టార్గెట్ పెట్టుకుంది. గగనయాన్ ప్రాజెక్ట్‌ను విస్తరించి,భారత స్పేస్ స్టేషన్ నిర్మాణం కూడా ఇందులో భాగంగా చేర్చారు. దీని కోసం ప్రభుత్వం మొత్తం బడ్జెట్‌ను ?20,193 కోట్లకు (సుమారు వి2.4 బిలియన్) పెంచింది. ఈ బడ్జెట్ కేవలం గగనయాన్ మానవ యాత్రలకే కాదు 2028 వరకు సాగే దీర్ఘకాల మిషన్‌లు, స్పేస్ స్టేషన్ మాడ్యూల్ డిజైన్, లాంగ్-డ్యూరేషన్ లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లు అభివృద్ధికి కూడా వినియోగిస్తారు. ఈ విస్తృత ప్రోగ్రామ్‌లో 600కి పైగా భారతీయ వెండర్లు, పరిశ్రమలు, టెక్ స్టార్టప్‌లు పాల్గొంటున్నాయి. ఇది స్వదేశీ పరిశ్రమలకు అంతరిక్ష రంగంలో పెద్ద అవకాశాలను తెరుస్తోంది. స్పేస్ హాబిటేషన్, రోబోటిక్ అసిస్టెన్స్, ఆటోమేటెడ్ కంట్రోల్ వంటి సాంకేతిక రంగాల్లో భారత్ తన నైపుణ్యాన్ని ప్రపంచానికి చూపించబోతోంది.

భారత స్పేస్ స్టేషన్ ? 2035 నాటికి లక్ష్యం

భారత స్పేస్ స్టేషన్ నిర్మాణానికి పునాది వేస్తోంది. ఈ ప్రాజెక్ట్ 2035 నాటికి పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుత బడ్జెట్‌లోని భాగం ప్రారంభ పరిశోధన, హ్యాబిటాట్ మాడ్యూల్ డిజైన్, ఆక్సిజన్ మరియు వాటర్ రీసైక్లింగ్ సిస్టమ్‌లు, స్పేస్ పవర్ జనరేషన్ టెక్నాలజీలు వంటి విభాగాలకు కేటాయించారు. భారత స్పేస్ స్టేషన్ ద్వారా భూమి చుట్టూ స్వతంత్రంగా మానవ యాత్రలు, ప్రయోగాలు, పరిశోధనల సామర్థ్యాన్ని సాధించబోతోంది. ఇది అమెరికా రష్యా, చైనా తర్వాత స్వతంత్ర స్పేస్ స్టేషన్ కలిగిన అరుదైన దేశాల జాబితాలో భారత్‌ను నిలబెట్టనుంది.

## 24 నుంచి

# పార్లమెంటు సమావేశాలు



**న్యూఢిల్లీ , ఆంధ్రనాడు, నవంబర్ 6:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు నవంబర్ చివరి వారంలో ప్రారంభం కానున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. పార్లమెంటు ఉభయ సభలు ఈనెల 24 లేదా 25 నుంచి సమావేశం అవుతాయని పేర్కొన్నాయి. డిసెంబర్ 19 వరకు ఇవి కొనసాగుతాయని చెప్పాయి. కాగా ఈసీచేపట్టిన దేశవ్యాప్త ఎస్ఐఆర్ ను వ్యతిరేకిస్తూ ఓట్ చోరీ అంటూ విమర్శలు గుప్పిస్తున్న విపక్షాలు దీనిపై చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. యూఎస్ టారిఫ్స్ పైనా ప్రస్తావించవచ్చని సమాచారం.

# రాజధానికి మీరు సలహాలు ఇవ్వొచ్చు

**విజయవాడ, ఆంధ్రనాడు, నవంబర్ 6:** ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మించాలని కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వం హయాంలో అమరావతిలో ఆగిపోయిన పనులను పునరుద్ధరిస్తోంది. మరోవైపు, పూర్తిస్థాయి రాజధాని నిర్మాణం కోసం అవసరమయ్యే నిధుల సేకరణకు ప్రయత్నాలు చేస్తోంది. వివిధ ఆర్థిక సంస్థల నుంచి రూ. 32,500 కోట్ల నిధులు సేకరించేందుకు సిద్ధం అయింది. ఈ నేపథ్యంలో కేవలం అమరావతి మాత్రమే కాకుండా.. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ ప్రణాళికలను రూపొదించడంలో ప్రజలను కూడా భాగస్వాములు కావాలని తాజాగా ప్రభుత్వం పిలుపునిచ్చింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత 'విజన్ 2047' డాక్యుమెంట్‌ను రూపొందించడంలో మాతో చేరండి అని ప్రజలను ఆహ్వానించింది.'విజన్ 2047' డాక్యుమెంట్‌ను రూపొందించడంపై ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్డీఏ) ఓ ప్రకటన చేసింది. అందులో.. ఏపీసీఆర్డీఏ ప్రపంచ స్థాయి రాజధాని ప్రాంతాన్ని నిర్మించేందుకు 'విజన్ 2047'ను రూపొందిస్తోందని తెలిపింది. విజన్ కార్యచరణలో భాగంగా, ప్రజలు, వివిధ భాగస్వాముల నుండి రాజధాని ప్రాంతీయ అభివృద్ధి సంస్థ పరిధి కోసం ఆలోచనలు, సూచనలు, ప్రాధాన్యతలు, అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపింది. సీఆర్డీఏ ప్రాంతం సుమారు 8600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఉందని తెలిపింది. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రణాళికా ప్రాంతాలలో ఒకటని వెల్లడించింది. ఈ రాజధాని ప్రాంతంలో.. కృష్ణా, ఎన్‌టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాల్లోని 56 మండలాలను ఉన్నాయని వివరించింది. విజయవాడ, గుంటూరు, అమరావతి, మంగళగిరి? తాడేపల్లి లాంటి నగరాలతో పాటు 900కు పైగా గ్రామాలు రాజధాని పరిధిలో ఉన్నాయని పేర్కొంది.ఈ క్రమంలో ప్రజలు వెల్లడించే అభిప్రాయాలు.. ఏపీసీఆర్డీఏ బృహత్ప్రణాళిక (మాస్టర్ ప్లాన్ ), విజన్‌కు తోడ్పడతాయని సీఆర్డీఏ ప్రకటనలో పేర్కొంది. ఈ మేరకు ఒక గూగుల్ ఫామ్ తయారు చేసింది. ఈ ఫామ్ నింపి సీఆర్డీఏ ప్రాంతం అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రజలను కోరింది. కాగా, ఈ సర్వేలో భాగస్వాములు కావాలనుకునే వారు సీఆర్డీఏ వెబ్‌సైట్ (ఇతీటజీ.జీజూ.ణనీల.తిని)లోకి వెళ్లి లింక్‌పై క్లిక్ చేయడం లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అభిప్రాయాలు తెలియజేయవచ్చు. గూగుల్ ఫామ్ ఇంగ్లీష్, తెలుగు భాషల్లో అందుబాటులో ఉంది. ఇక్కడ



అడిగిన ప్రశ్నలకు టిక్ మార్క్ పెట్టి ప్రజలు తమ అభిప్రాయాలు తెలపవచ్చు. అయితే ఆంధ్రప్రదేశ్ వాసులు మాత్రమే కాకుండా.. విదేశాల్లో ఉన్నవారు.. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా, ఏపీ రాజధాని ప్రాంత అభివృద్ధిపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేయొచ్చు.

**2028 నాటికి చట్టబద్ధత**

రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థల కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల కార్యాలయాల నిర్మాణం జరుగుతోంది. బ్యాంకింగ్ రంగ సంస్థల కార్యాలయాల నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన జరగనుంది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ జరుగుతోంది. అయితే గత అనుభవాల దృష్ట్యా అమరావతిని చట్టబద్ధత చేయాల్సిన అవసరం ఉంది. సిఆర్డిఏ చెబుతున్నట్టు ఐదు జిల్లాల పరిధిలో దాదాపు తొమ్మిది వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్న అమరావతికి పార్లమెంట్ ఆమోదముద్ర తక్షణ అవసరం. గత అనుభవాల దృష్ట్యా ఇది కీలకం కూడా. చట్టబద్ధత కల్పిస్తే.. అమరావతి అనే దానిని కదిలించలేరు కూడా. అయితే 2029 ఎన్నికల నాటికి అమరావతిని ఒక రూపానికి తెచ్చి ప్రజలకు ఓటు అడగాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అంటే కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి చట్టబద్ధత కల్పిస్తుందన్నమాట.అమరావతి రాజధాని లో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అయితే గ్రేటర్ హైదరాబాద్ మాదిరిగా అమరావతిని నిర్మించి ప్రపంచంలోనే గుర్తింపు తీసుకురావాలన్నది ఆరాటంగా తెలుస్తోంది. అయితే 2014లో అందరి ఆమోదముద్రతో అమరావతి రాజధానిని ఎంపిక చేశారు చంద్రబాబు. పనులు కూడా ప్రారంభించారు. కానీ 2019లో అధికారం మారిపోయేసరికి మూడు రాజధానులు అంశం తెరపైకి వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిర్వీర్యం చేసింది. దాని పర్యవసానాలు అందరికీ తెలిసిన విషయమే. భూములు ఇచ్చిన రైతులు రోడ్డెక్కారు. వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. అయితే వారి ప్రార్థనలు ఫలించి టిడిపి కూటమి వచ్చింది. లేకుంటే వారి పరిస్థితి ఎలా ఉంటుందో కూడా ఊహించలేం. వైసీపీ అధికారంలోకి వచ్చి ఉంటే అమరావతి అనేది పూర్తిగా నిర్వీర్యం అయిపోయేది. గత అనుభవాల దృష్ట్యా అమరావతి రాజధాని నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉంది కూటమి ప్రభుత్వం. అదే సమయంలో అమరావతిని కదిలించలేని స్థితిలోకి చేర్చాలని ఒక పట్టుదలతో ఉంది. అయితే అది 2028 లోనే చేయాలన్న తలంపుతో ఉంది. ఎందుకంటే ఆ సమయానికి అమరావతి రాజధాని నిర్మాణం ఒక కొలిక్కి వస్తుంది. అమరావతికి ఒక రూపు తెచ్చి.. పార్లమెంటులో బిల్లు పెట్టాలని చూస్తోంది టిడిపి కూటమి ప్రభుత్వం. అలా ఆ బిల్లును ఆమోదించి.. అమరావతిని శక్తివంతమైన నగరంగా మార్చాలన్నది చంద్రబాబు ప్రణాళిక. తద్వారా ప్రజలకు గట్టి సంకేతాలు పంపించనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా డ్యామేజ్ చేయనున్నారు. అసలు అమరావతి విషయంలో స్టాండ్ ఏంటి అని వైసిపి చెప్పుకోలేని స్థితికి తేనున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**ఏకపక్ష మద్దతు..**


పార్లమెంటులో అమరావతి బిల్లు ప్రవేశ పెడితే ఏకపక్షంగా ఆమోద ముద్ర వేసే అవకాశం ఉంది. ఎందుకంటే అమరావతి రాజధానికి అన్ని పార్టీల మద్దతు ఉంది. ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్ప. అయితే ఆ పార్టీ జాతీయస్థాయిలో ఏ కూటమితో కూడా లేదు. తెలుగుదేశం, జనసేన ఎన్డీఏ కూటమిలో ఉంది. ఇండియా కూటమికి కాంగ్రెస్ నాయకత్వం వహిస్తోంది. వామపక్షాలు సైతం అదే కూటమిలో ఉన్నాయి. కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు సైతం అమరావతి రాజధానికి జై కొట్టాయి. దీంతో బిల్లు ప్రవేశపెట్టడమే తరువాయి చాలా సులువుగా ఆమోదముద్ర వస్తుంది. చంద్రబాబులో కూడా అదే ధీమా. ఇప్పుడు గాని చట్టబద్ధత కల్పిస్తే రాజకీయంగా ఎటువంటి ప్రయోజనం ఉండదు. 2028 నాటికి అమరావతికి ఒక తుది రూపు తెచ్చి.. పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# అమరావతి చుట్టూ ఓఆర్ఆర్

**రాజమండ్రి, ఆంధ్రనాడు, నవంబరు 6:** అమరావతి రాజధాని లో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించి అడుగులు శరవేగంగా పడుతున్నాయి. అందుకు సంబంధించి కీలక అప్డేట్ ఒకటి వచ్చింది. అమరావతికి మణిహారంగా నిలవనున్న ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఎందుకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియలో కదలిక వచ్చింది. 11 మండలాల్లోని 40 గ్రామాల్లో భూసేకరణకు కసరత్తు ప్రారంభం అయింది. ఈ భూ సేకరణ ప్రక్రియను పర్యవేక్షించే ప్రత్యేక అధికారిగా శ్రీవాత్సవ నియమితులైన సంగతి తెలిసిందే. ఆయన ఇప్పుడు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. భూ సేకరణకు సంబంధించిన అంశాలపై ఫోకస్ చేశారు. దాదాపు 12 ప్యాకేజీలుగా విభజించి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళికగా తెలుస్తోంది. మొత్తం ఐదు జిల్లాల్లో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూ సేకరణ చేపట్టనున్నారు.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు మాదిరిగా దీనిని నిర్మించనున్నారు. 11 మండలాలలోని 40 గ్రామాల్లో ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ చేపట్టాల్సి ఉంది. దాదాపు 4792 ఎకరాలను సమీకరించనున్నారు. ప్రధానంగా దుగ్గిరాల, కొల్లిపర, తెనాలి, గుంటూరు తూర్పు, చేబ్రోలు, వట్టి చెరుకూరు, గుంటూరు పశ్చిమ, తాడికొండ, మేడికొం డూరు, మంగళగిరి, పెదకాకాని మండ లాల్లో భూ సేకరణ చేపట్టనున్నారు. ఇప్పటికే అన్ని మండలాల రెవెన్యూ అధికారు లకు షెడ్యూల్ ఇచ్చారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులు నేషనల్ హైవే అధికా రులతో కలిసి ఏడు మండలాల్లో పర్యటన పూర్తి చేశారు.అమరావతి రాజధాని చుట్టూ 190 కిలోమీటర్ల పొడవుతో అవుటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళిక. ఈ ప్రాజెక్టు కోసం జాతీయ రహదారుల సంస్థ డిపిఆర్ సిద్ధం చేసింది. ఢిల్లీలోని జాతీయ రహదారుల సమస్త ప్రధాన కార్యాలయానికి పంపింది. దాదాపు 25 వేల కోట్ల రూపాయలతో ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేయాలన్నది ప్రణాళిక. హైదరాబాద్కు మణిహారంగా నిలిచే ఔటర్ రింగ్ రోడ్డు పొడవు 158 కిలోమీటర్లు. అంటే అమరావతి రాజధాని లో 190 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తే.. అమరావతికి ఇది మణిహారంగా మారనుంది. 140 మీటర్ల వెడల్పుతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూ సేకరణ జరగనుంది. ఐదు జిల్లాల్లో జరిగే భూ సేకరణ కోసం ఒక్కో జిల్లాకు ఒక్కో జాయింట్ కలెక్టర్ ను నియమించింది. త్వరలో భూ సమీకరణ ప్రారంభం కానుంది.

# ఇక ఏఐ సాయంతో తిరుమల దర్శనం

**తిరుమల, ఆంధ్రనాడు, నవంబర్ 6:** తిరుమల శ్రీవారి దర్శనం కోసం కొండకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే సాంకేతికత సాయంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో శ్రీవారి భక్తులకు రెండు గంటల్లోగా దర్శనం కల్పించే ఆలోచనను టీటీడీ గతంలో చేసింది. అయితే దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావటంతో పాటుగా కొంతమంది నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. ఏఐ సాయంతో రెండు గంటల్లో శ్రీవారి దర్శనం గురించి విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రక్రియపై కాస్త వెనుకడుగు వేసిన టీటీడీ .. మరోసారి ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించే ఆలోచన చేస్తోంది. ఈ విషయాన్ని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. ఈ క్రమంలోనే ఏఐ సాయంతో తిరుమల శ్రీవారి దర్శనం గురించి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఏఐ ద్వారా రెండు గంటల్లో శ్రీవారి దర్శనం కల్పించాలనే ఆలోచన గతంలో చేసినట్లు బీఆర్ నాయుడు వివరించారు. అయితే ఓ వర్గం నుంచి వ్యతిరేకత



వ్యక్తమైందన్నారు. టీటీడీ నూతన ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆధ్వర్యంలో త్వరలోనే ఈ ఏఐ ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కిస్తామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. తాము బాధ్యతలు చేపట్టిన తర్వాత తిరుమల అన్నప్రసాదాల్లో మార్పులు వచ్చాయని బీఆర్ నాయుడు చెప్పుకొచ్చారు.భక్తులకు రుచికరమైన భోజనం అందిస్తున్నామని.. లడ్డూ ప్రసాదంలోనూ చాలా మార్పులు చేశామన్నారు. ప్రస్తుతం లడ్డూ ప్రసాదాలు 10 రోజులైనా నిల్వ ఉంటున్నాయని భక్తుల నుంచ్ స్పందన వస్తోందన్నారు. తిరుపతివాసులు మూడు వేల మందికి ప్రతి నెలా మొదటి మంగళవారం శ్రీవారి దర్శన భాగ్యం కల్పిస్తున్నామని వివరించారు. తిరుమల కాటేజీలకు దేవుడి పేర్లు పెట్టాలని నిర్ణయించామని.. టీటీడీలోని అన్యమతస్తులను కూడా కొంతమందిని ఉద్యోగాల నుంచి తొలగించామన్నారు. తిరుమల శ్రీవారి బ్రేక్ దర్శనాల విషయంలోనూ మార్పులు చేశామని బీఆర్ నాయుడు వివరించారు. ఉదయం పదిన్నరకు ఉండే బ్రేక్ దర్శనాలను తెల్లవారుజామకు మార్చామన్నారు. శ్రీవాణ ట్రస్టు కింద 5 వేల ఆలయాల నిర్మాణం, ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో గుడులు, భజన మందిరాలు నిర్మించనున్నట్లు తెలిపారు.మరోవైపు తిరుమల తరహాలో టీటీడీ ఆధ్వర్యంలోని ఆలయాల్లో నిత్యాన్నదానం అమలు చేయనున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వివరించారు. తిరుపతి తిరుమల మధ్యన ఎలక్ట్రికల్ బస్సులు నడుపుతామని టీటీడీ ఛైర్మన్ చెప్పుకొచ్చారు. కేంద్ర మంత్రి కుమారస్వామి టీటీడీకి 100 ఎలక్ట్రిక్ బస్సులు ఇస్తామన్నారని.. వాటిని తిరుపతి, తిరుమల మధ్య నడపనున్నట్లు తెలిపారు. దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో శ్రీవారి ఆలయం నిర్మిస్తామన్న టీటీడీ ఛైర్మన్.. కరీంనగర్‌లో రూ.30 కోట్లతో , దుబ్బాకలో రూ.4.5 కోట్లతో శ్రీవారి ఆలయాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు.

## ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



**యర్రావారిపాలెం - ఆంధ్రనాడు, నవంబర్ 6:** యర్రావారిపాలెం మండలం కోటకాడపల్లిపంచాయతీలో ఏఎన్ఎమ్ లావణ్య, ఆశవర్కర్‌లు సచివాలయపరిధి లో ఉన్న వైద్యసేవలు నిత్యం ప్రజలకు అందిస్తున్నారు. వర్షాకాలం కావడం తో సీజనల్ వ్యాధులు, విషజ్వరాల ఎక్కువగా ప్రభలే అవకాశం ఉంటుంది. ప్రజలు కాచిన నీటినే త్రాగాలని, జ్వరాలు వస్తే తమ సచివాలయ పరిధిలో సదుపాయం ఉన్నంతవరకు వైద్యం అందిస్తామని తెలిపారు. అలాగే ప్రతి నిత్యం గ్రామాల్లో పర్యటిస్తూ అనారోగ్యం తో ఉన్నవారికి ఉచిత మందుల పంపిణి చేస్తున్నారు. ప్రజలందరూ ఆరోగ్యం గా ఉండాలి అన్నదే ప్రభుత్వ లక్ష్యం అని లావణ్య తెలిపారు. స్థానికనాయకులు, ప్రజలు సైతం నిత్యం ప్రజల్లో ఉండటం సంతోషం గా ఉందని తెలిపారు. అందరు కూడా ప్రభుత్వం అందించే వైద్యసేవలు బాధ్యత గా ప్రజలు కు చేరితే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు, చిన్న చిన్న జబ్బుల కు లక్షలకు లక్షలు పెట్టి ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్ళాల్సిన పని ఉండదు.

## శునకాల హోరు జోరు అధికారులు పట్టించుకోరు

### - సుప్రీంకోర్టు అదేశాలకు తూట్లు



**బైరెడ్డిపల్లి - ఆంధ్రనాడు, నవంబర్ 06:** మండల కేంద్రంలోని బైరెడ్డిపల్లి గ్రామ పురవీధుల్లో వీధి కుక్కలు యథేచ్ఛగా తిరగడం,గ్రామ ప్రజలను కలవర పెడుతున్నది. ఏ సమయంలో ఈ శునకాలు ప్రజలపై దాడి చేసి,గాయపరుస్తుందని బయబ్రాంతులకు గురౌతున్నారు. గ్రామ పంచాయితీ ఈ శునకాలను అదుపులో పెట్టడానికి చర్యలు చేపట్టకపోవడం ప్రజలకు విస్మయం కలిగిస్తోన్నది. పొరపాటున శునకాలు వ్యక్తులపై కానీ చిన్నారుల పై దాడి చేసి గాయ పరిస్తే ర్యాబిస్ వ్యాధి సోకకుండా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం పై బైరెడ్డిపల్లి పంచాయతీ సిబ్బంది వ్యవహరిస్తోందని గ్రామ ప్రజలు మండి పడుతున్నారు. ఇకనైనా వీధి శునకాలను గుర్తించి, వాటికి ర్యాబిస్ నివారణ ఇంజక్షన్ వేసి కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు వేలం

### - సిఐ పరశురాముడు

**బైరెడ్డిపల్లి - ఆంధ్రనాడు, నవంబర్ 06:** బైరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుపడ్డ 10 వాహనాలకు 12 వ తేదీ గంగవరం పోలీస్ స్టేషన్ వద్ద వేలం పాటు నిర్వహిస్తున్నట్టు పలమనేరు రూరల్ సిఐ పరశు రాముడు పేర్కొన్నారు. ఈ వేలం పాటులో వాహనాల కొనుగోలకు ఆశక్తి గల వారు రూ 2 వేలు డిపాజిట్ చెల్లించి వేలం పాటులో పాల్గొనలన్నారు. ఈ వేలం పాటలో 7 ద్విచక్ర వాహనాలు, 3 కార్లు వేలం కు జిల్లా అధికారులు హనుమతి ఇచ్చారన్నారు.



## వీధి లైట్లు ఏర్పాటులో నిర్లక్ష్యం

### - అంధకారంలో గ్రామ వీధులు



**బైరెడ్డిపల్లి - ఆంధ్రనాడు, నవంబర్ 06:** మండల కేంద్రమైన బైరెడ్డి పల్లిలో నిత్యం జనాలు రాకపోకలు కొనసాగిస్తున్న ప్రధాన వీధుల్లో సైతం వీధి లైట్లు వెలగకపోవడంతో అంధకారం నెలకొన్నది. దీనితో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. వీధుల్లో అంధకారం నెలకొని ఉండటంతో క్రిమి కీటకాలు సంచరించి ప్రజలకు హానికలిగిస్తుందని భయ బ్రాంతులకు గురౌతున్నారు. ఈ వీధి లైట్లు ఏర్పాటు కోసం విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకొస్తే, గ్రామ పంచాయితీలతే బాధ్యత అని చేతులు దులుపుకొంటున్నారు. గ్రామ పంచాయితీ వాళ్ళని ప్రశనిస్తే విద్యుత్ అధికారులు ఎల్ సి ఇచ్చి హెల్పర్ ను పంపితే ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఒకరి పై ఒకరు నెపం చూపి తప్పించుకొంటున్నారు.దీనికి తోడు వర్షాలు ఏ సమయంలో ఉద్రిక్తంగా కురుస్తో%శీ%దో ఆసమయంలో విష జీవాలు ప్రత్యక్షం అయితే ప్రజలు ప్రాణాలు గాలిలో కలిసిపోవాల్సిందేనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా గ్రామ పంచాయితీ, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతోరెండు శాఖలు ప్రజలు జీవితాలతో చెలగాటం అడకుండా వెంటనే విద్యుత్ లైట్లు వెలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

# బాధిత గ్రామాల్లో కలెక్టర్ పరిశీలన

### - తక్షణ సహాయం ప్రారంభం

**కేవీబీ పురం - ఆంధ్రనాడు, నవంబర్ 6:** కేవీబీ పురం మండలంలోని పెద్ద రాయల చెరువుకు గురువారం ఉదయం గండి పడటంతో కళత్తూరు దళితవాడ, పాతపాలెం అరుంధతి వాడ ముంపులో చిక్కుకున్నాయి. చెరువు నీరు ఒక్కసారిగా గ్రామాల్లోకి పోటెత్తడంతో పశువులు, మేకలు, దూడలు చిక్కుకొని మరణించాయి. పొలాల్లో నిల్వ ఉన్న పంటలు నీటమునిగిపోవడంతో రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ సంఘటన సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, శ్రీకాళహస్తి ఆర్టిఓ భాను ప్రకాష్ రెడ్డి ముంపు ప్రాంతాలకు చేరుకుని స్థితిగతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. నీటి ప్రభావానికి గురైన కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కలెక్టర్ వెంటనే సంబంధిత శాఖలను అప్రమత్తం చేస్తూ తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ, తాత్కాలిక వసతి సదుపాయాల ఏర్పాటు, పశువైద్య సేవల ప్రారంభంపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతి విపత్తు వల్ల నష్టం జరిగింది. ప్రజలు ఆందోళన చెందవద్దు. ప్రభుత్వం వెన్నంటే నిలుస్తుంది. నష్టం వివరాలు సేకరించిన వెంటనే బాధిత కుటుంబాలకు సహాయం అందుతుంది అని కలెక్టర్ ప్రజలకు భరోసా ఇచ్చారు. ముంపు ప్రాంతాల్లో శానిటేషన్ చర్యలను వేగవంతం చేసి, తాగునీటి వనరులను పరిశుభ్రంగా ఉంచాలని అధికారిలను అదేశించారు. పంట, పశు, గృహ నష్టాలపై పంచనామాలను తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



# నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలి

**కేవీబీపురం - ఆంధ్రనాడు, నవంబర్ 6:** ఓళ్ళూ రు గ్రామ సమీపంలోని రాయలచెరువు రిజర్వాయర్ కు గండిపడి ఈరోజు ఉదయం కట్ట తెగిపోవడంతో చెరువులోని నీరు మొత్తం పంట పొలాలు పాతపాలెం హరిజనవాడ పాతపాలెం అరుంధతివాడ కళత్తూరు హరిజనవాడ మొత్తం జలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు మండల నాయకులు బాలయ్య లక్ష్మయ్య తో కలసి కళత్తూరు దళితవాడను రాయలచెరువు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ పంట పొలాలు ఇసుక మేట వేసి సాగు చేయడానికి కూడా వీలులేని పరిస్థితిలో దెబ్బతిందని, పాత పాలెం వెళ్లే రహదారి పూర్తిగా ధ్వంసం అయిందని జనార్ధన్ తెలిపారు. తక్షణమే ప్రభుత్వం పాతపాలెం వెళ్లే రహదారిని పునరుద్ధరణ చేసి పంట పొలాలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారం చెల్లించాలని, ఇళ్లల్లో నీళ్లు వచ్చి జల మయమైన కుటుంబాలకు ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు వంతన పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పూర్తిగా నిరాశ్రయులైన వారికి ఆహార పొట్లాలు, నిత్యవసర సరుకులు ఒక నెలకు సరిపడా ఉచితంగా సరఫరా చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ విపత్తులో మరణించిన బర్రెలకు ఒకటి 80 వేలు ఆవులకు 50 వేలు మేకలు గొర్రెలకు ఒక్కొక్కటికీ పదివేల రూపాయలు చొప్పున పరిహారం చెల్లించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.



# అంధుల శరణాలయంలో పండ్ల పంపిణీ

**తిరుపతి ప్రెస్ క్లబ్ - ఆంధ్రనాడు, నవంబర్ 6:** బి ఆర్ నాయుడు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి అధ్యక్షులుగా నియమితులై నేటికీ సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుపతి శివ జ్యోతి నగర్ లోని ప్రభుత్వ అందుల శరణాలయంలో వారిచే కేక్ కట్ చేసి వారికి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ. తిరుపతి తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఉట్ల సురేంద్ర నాయుడు మాట్లాడు తూ బి ఆర్ నాయుడు పాలకమండలి అధ్యక్షులు అయిన తర్వాత తిరుమలలో ఎన్నో మార్పులు చేర్పులు చేస్తూ ఏఐ పద్ధతిలో సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించడం ప్రసాద నాణ్యత పెంచడం దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర రాజధానిలలో శ్రీవారి ఆలయాలు నిర్మించడం. రాష్ట్రంలో ఉన్న ఎస్సీ కాలనీలలో దాదాపు 500 దేవాలయాలు నిర్మించడం దీంతో పాటు తిరుమల వెంకటేశ్వర స్వామి పాదాల చెంత గత ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ముంతాజ్ హోటల్ స్థలాన్ని వెనక్కి తీసుకొని వెంకటేశ్వర స్వామి పవిత్రత దెబ్బతీయ కుండా వారు తీసుకున్న నిర్ణయం అద్భుతమైనది అమోఘమైనదని. గత పాలకమండలి చైర్మన్‌గా ఉన్నటువంటి కొంతమంది ప్రతిరోజు తిరుమలని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తూ నిరాధార ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నా రని మీకు నిజంగా దమ్ము ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు మేము సిద్ధం తిరుమలకు వచ్చి వెళ్లే భక్తులతో అభిప్రాయ సేకరణ చేస్తామా? గత ఐదు సంవత్సరాలలో తిరుమలలో జరిగిన నెయ్యి కల్తీ దగ్గర నుండి మీరు ఇద్దరు చార్మినార్లుగా ఉన్న సందర్భంలో దర్శనాల అవకతవకల తో పాటు కాంట్రాక్ట్ పనులలో మీరు దిగమింగిన అవినీతి సొమ్ము వరకే అభిప్రాయ సేకరణ చేద్దామా.. మీరు ఐదు సంవత్సరాలలో దేవస్థానాన్ని అడ్డుపెట్టుకొని చేసిన పాపాలు వల్లనే వైసీపీ పార్టీ 11 సీట్లకు పడిపోయిందని ముఖ్యంగా తిరుపతిలో కరుణాకర్ రెడ్డి కుటుంబం 65 వేల పైసలు ఓట్లతో ఘోరంగా ఓడిపోవడానికి కారణం వెంకటేశ్వర స్వామి చెంత చేసిన ఆవుకతోకలే కారణమని ఈ సందర్భంగా వారు తీవ్రంగా మండిపడ్డారు. బిఆర్ నాయుడు గా ఈ సంవత్సర కాలంలో ఎన్నో అద్భుతమైన నిర్ణయాలు తీసుకోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో తిరుపతిలో ఉన్న రాజకీయ నిరుద్యోగులు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎం శ్రీధర్, ధనుంజయ, జగ్గా, శ్రీరాములు, సుధాకర్, గంజి సుధాకర్ రెడ్డి, లక్ష్మి, వాణి, జయంతి, నాగ ప్రతాప్, ఉదయ్, మైనం సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సురక్షిత ప్రయాణంపై దృష్టి పెట్టండి

**శ్రీకాళహస్తి - ఆంధ్రనాడు, నవంబర్ 06 :** విద్యార్థులు సురక్షితంగా ప్రయాణం చేసి గమ్యస్థానాలు చేరేలా పాఠశాల యాజమాన్యాలు దృష్టి పెట్టాలని శ్రీకాళహస్తి మోటారు వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు కోరారు. శ్రీకాళహస్తి మోటారు వాహన తనిఖీ కార్యాలయంలో గురువారం శ్రీకాళహస్తి పరిధిలోని ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల కరస్పాండెంట్లు మరియు ప్రిన్సిపాల్ లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మోటార్ వాహన తనిఖీ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని పాఠశాలల బస్సులు భద్రతాపరమైన తనిఖీలు చేయవలసిన అవసరం ఉందన్నారు. అలాగే కొత్త బస్సులన్నిటికీ ఫైర్ అలారం సిస్టం మరియు ఫైర్ ప్రొటెక్షన్ సిస్టం ఏర్పాటు చేసి ఉండాలని తెలిపారు. 2019 కంటే పాత వాహనాలకు ఈ సిస్టము అవసరం లేకపోయినా..... అన్ని బస్సులకు రెండు అగ్నిమాపక యంత్రాలు మరియు అత్యవసర ద్వారం ఉండాలని చెప్పారు. అలాగే అత్యవసర పరిస్థితులలో అద్దాన్ని పగలగొట్టి బయటకు రావడానికి డైమండ్ ఎడ్జ్ హేమర్ ప్రతి వాహనంలో అమర్చాలని అన్నారు . ప్రతి డ్రైవరు అనుకోని ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక యంత్రాన్ని ఎలా వాడాలో తెలుసుకొని ఉండాలని.... ప్రమాద సమయంలో విద్యార్థులను త్వరితగతిన బస్సు నుండి బయటకు పంపాలని తెలిపారు. పాఠశాల యాజమాన్యాలు ప్రతి బస్సును భద్రతాపరమైన అన్ని అంశాలు చట్ట ప్రకారం ఉండేటట్లు చూసుకోవాలని ఆదేశించారు. ఏమైన లోటుపాట్లు ఉంటే సరి చేసుకోవాలని తనిఖీలలో పట్టుబడిన యెడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.



# ఆశయం ఘనం.. ఆచరణ శూన్యం

**బైరెడ్డిపల్లి – ఆంధ్రనాడు, నవంబర్ 06:** ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో రైతన్నల అభివృద్ధికి దోహద పడాలని బైరెడ్డిపల్లి మండలానికి 8 శీతల గిడ్డంగుల నిర్మాణాలు చేపట్టింది. ఇందులో 7 గిడ్డంగులు వంద శాతం నిర్మణపు పనులు చేపట్టారు. ఒక గిడ్డంగి మాత్రం పాక్షిక నిర్మాణాలతో ఆగిపోయింది. ఈ శీతల గిడ్డంగులు నిర్మాణాలు పూర్తి దశకు చేరుకోవడంతో రైతులు ఆనందం పడ్డారు. కానీ పూర్తయినా గిడ్డంగులకు కనీస వసతులు ప్రభుత్వం చేకూర్చకపోవడంతో నేడు ఈ నిర్మాణాల వద్ద పిచ్చి మొక్కలు హెపుగా పెరిగి అటవీ ప్రాంతాన్ని తలపిస్తున్నాయి. ఈ గిడ్డంగులకి దారి, విద్యుత్, త్రాగు నీటి వసతి ఏర్పాటు చేసింటే రైతన్నలకు ఉపయోగపడేవి. బైరెడ్డిపల్లి మండలంలో నెల్లిపట్ల, చప్పిడిపల్లి, దేవదొడ్డి, బైరెడ్డిపల్లి, తీర్థం, కుప్పనపల్లి, వెంగమవారిపల్లి, బేలుపల్లి గ్రామ పంచాయితీల్లో ఒక్కొక్క గిడ్డంగి నిర్మాణం కు రూ. 40.లక్షలు చొప్పున 8 గిడ్డంగులు రూ. 3 కోట్ల 20 లక్షలు బైరెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (సింగల్ విండో) కేటాయించింది. ప్రభుత్వం ఆశయం మంచిది అయిన ఆచరణకు ఉపయోగం పడకపోవడంతో సింగల్ విండోకు కోట్ల రూపాయిలు నష్ట పోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అధికారాలు ఇప్పటికైనా మేల్కొని శీతల గిడ్డంగి భవనాలకు పూర్తి స్థాయిలో వసతులు కల్పిస్తే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. ప్రస్తుతం ఈ నిర్మాణాలు పూర్తి కావడానికి మండలంలోని అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి




తీసుకెళ్తే ఈ శీతల గిడ్డంగులకు మోక్షం కలిగి రైతన్నలు అభివృద్ధి కి దోహదపడాలి. ఈ ఆంధ్ర నాడు తెలుగు దినపత్రిక వివరణ కోరగా స్థానిక సింగల్ విండో అధికారి జ్యోతిరామ్ మాట్లాడుతూ ఈ విషియమై పూర్తి వివరాలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్ళామన్నారు. తదుపరి చర్యలను ఉన్నతాధికారుల ఆదేశం మేరకు చేపడుతామన్నారు. ఏది ఏమైనా సింగల్ విండో ఆదాయం అంతంత మాత్రం ఉన్న సమయంలో ఈ నిర్మాణాలు చేపట్టడం వల్ల ఆదాయం గండి పడిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# స్వాలంబన దిశగా పంచాయతీ అభివృద్ధి జరగాలి

**సత్యవేడు – ఆంధ్రనాడు, నవంబర్ 06:** ప్రతి పంచాయతీలోనూ ఆర్థిక వనరులను గుర్తించి పెంపొందించుకోవాలని సత్యవేడు ఎంపీపీ ప్రతిమ కోరారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి సూచిక, పరివర్తన వ్యాప్తిపై ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో జరిగిన శిక్షణ కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతిమ మాట్లాడుతూ స్వాలంబన దిశగా పంచాయతీ అభివృద్ధి జరగాలన్నారు. ఇందుకోసం పంచాయతీ వ్యవస్థలో ప్రభుత్వం సంస్థాగత మార్పులను తీసుకొస్తున్నట్టు ఆమె చెప్పారు. ప్రధానంగా పంచాయతీలలో తాగునీటి సరఫరా, వీధిదీపాలు, పారిశుధ్యం ముఖ్యమన్నారు. వీటిపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలన్నారు. అలాగే అభివృద్ధికి సంబంధించి ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసి వాటికి అవసరమైన నిధులను సమీకరించుకోవాలన్నారు. ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి పంచాయతీ కార్యదర్శి ఉదయం 6 గంటలకు వారి వారి గ్రామాల్లోకి వెళ్లాలన్నారు. గ్రామాల్లో చేపడుతున్న ఇండ్ల నిర్మాణాలు వాటికి సంబంధించిన అనుమతులు తీసుకున్నారా లేదన్నది చూడాల్సిన బాధ్యత కార్యదర్శులపై ఉన్నట్టు గుర్తు చేశారు. పంచాయతీ అనుమతులు లేకనే కొందరు ఇండ్ల నిర్మాణాలు




చేపడుతున్నట్టు సమాచారం ఉందన్నారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శులు వీటిపై నిర్లక్ష్యం వహించకూడదన్నారు. అలాగే ఇంటి పన్ను వసూలు కూడా నూటికి నూరు శాతం పూర్తి చేయాలన్నారు. తదనంతరం మండలంలోని పాఠశాలల స్థితిగతులను, అవసరాలను ఎంఈఓ రవి వివరించారు. పక్క గృహ నిర్మాణాలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి సంబంధించి హౌసింగ్ ఇంచార్జ్ ఏఈ ప్రసాద్ వివరించారు. అయితే రాజగోపాలపురం సర్పంచ్ మధురాజు శిక్షణలో సమస్యను లేవనెత్తారు. మా గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా పనిచేస్తున్న జ్యోతి వ్యవహార శైలి వివాదాస్పదంగా మారడంతో ఇక్కడి నుంచి బదిలీ చేయాలని మండల విద్యాశాఖ అధికారికి విన్నవించారు. మధ్యాహ్న భోజనం పథకం అమలులో భాగంగా వంట చేస్తున్న ఇద్దరు మహిళల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయకపోవడంతో పాటు వారితో హెచ్ఎం గొడవలకు దిగడంతో ఉపాధ్యాయులే వంట చేసే పరిస్థితి వచ్చిందన్నారు. విద్యార్థులకు చదువులు ఎలా చెబుతున్నారో చూడాల్సిన హెచ్ఎం వంట మహిళలతో రగడకు దిగడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తు దృశ్య హెచ్ఎం జ్యోతిని ఇక్కడి నుంచి బదిలీ చేయాలని కోరారు. దీనిపై ఎంఈఓ రవి స్పందిస్తూ ఇప్పటికే ఈ అంశంపై పుత్తూరు డివైఈవో విచారణ పూర్తయింది అన్నారు. నివేదిక ఆధారంగా దీనిపై ఆర్జెడి చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పరిపాలనాధికారి త్రివిక్రమరావు, సత్యవేడు పంచాయతీ సెక్రటరీ మునిరవికుమార్, పలువురు పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ కీలకం

**చంద్రగిరి – ఆంధ్రనాడు, నవంబర్ 6:** బిజినెస్ మేనేజ్మెంట్లో ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ కీలకం కానుందని జాయేద్ విశ్వవిద్యాలయం యుఏఇ ప్రొఫెసర్ అనస్తియస్ కె పోటీయాడిస్ అన్నారు. చంద్రగిరి మండలం ఏ రంగంపేట సమీపంలోని సాయినాథ్ నగర్ లో ఉన్న మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ వారి ఆధ్వర్యంలో సస్టైనబుల్ ప్రాక్టీస్ ఇన్ బిజినెస్ మేనేజ్మెంట్ అండ్ రీ డిజైనింగ్ బిజినెస్ ఎకోసిస్టం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే విషయాల పైన మూడవ అంతర్జాతీయ సమావేశం నిర్వహించారు. ఈ సదస్సుకు పోటీ యాడిస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుసంధానించడం ఎంతో ప్రాముఖ్యత కలిగినదిగా వివరించారు. లక్నో ఐఐయం డాక్టర్ వెంకట రమణయ్య, యఫ్ డిడిఐ నోయిడా డాక్టర్ రేణు



శర్మ, బెంగళూరు లోని కిండ్రల్ కంపెనీ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ యస్ మహేష్ పవన్ వంటి ప్రముఖులు ఆర్థికం మానవ వనరులు మార్కెటింగ్ పర్యాటకం వంటి వివిధ అంశాలలో స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో ఏ ఇ పాత్రపై అంతర్దృష్టితో కూడిన అంశాలను వివరించారు. ఈ సమావేశంలో వివిధ దేశాల, రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొని తమ పరిశోధన పత్రాలను వేదిక ముందు ఉంచారు. ఈ క్రమంలోనే రీచార్జి డీన్ ప్రొఫెసర్ అవిరేని శ్రీనివాసులు, ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ ఎస్ బాబు, హేమాపతి స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ డీన్ డాక్టర్ పి. మాధవి స్థిరత్వంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క ఇంటర్ డిస్నేనరీ స్వభావాన్ని వివరించారు. ఈ కార్యక్రమాన్ని కన్వీనర్ డాక్టర్ పి సుబ్రహ్మణ్య ఆచ్చురి, కొకన్వీనర్ ఉజ్వల సమన్వయం చేస్తూ విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధనా పండితులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో

# రెండోరోజు కొనసాగిన ఏసీబీ దాడులు

**రేణిగుంట – ఆంధ్రనాడు, నవంబర్ 6:** రేణిగుంట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బుధవారం, గురువారం రెండు రోజులు ఏసీబీ అధికారుల బృందం దాడులు నిర్వహించారు. దీంతో క్రయ విక్రయాల దస్తావేజులు తయారు చేసే డాక్యుమెంటు రైటర్లు, తమపై ఏసీబీ అధికారులు దాడులు చేస్తారేమోనన్న అనుమానాలతో ముందు జాగ్రత్తగా తమ దుకాణాలను మూసి వేసి పరారయ్యారు. దీంతో క్రయవిక్రయాల ప్రక్రియ తగ్గిపోయింది. అవినీతి ఆరోపణల ఫిర్యాదుల పై రాష్ట్రస్థాయిలో ఏసీబీ అధికారుల దాడులు నిర్వహించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తిరుపతి జిల్లా అవినీతి నిరోధక శాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. సబ్ రిజిస్ట్రార్ ఆనంద రెడ్డిపై వచ్చిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో, కార్యాలయంలోని క్రయ విక్రయాలు, రిజిస్ట్రేషన్ల వ్యవహారాలపై ఏసీబీ అధికారులు రెండు రోజులపాటు లోతుగా దర్యాప్తు చేపట్టారు. ఏసీబీ బృందంరిజిస్ట్రార్ కార్యాలయంలోని ప్రతి ఒక్క ఫైలును, రికార్డును పరిశీలిస్తున్నారు. ఈ తనిఖీలలో ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో క్రయవిక్రయాలు, కోర్టులో పెండింగ్‌లో ఉన్న భూములను సైతం రిజిస్ట్రేషన్ చేశారన్న ఆరోపణలపై ఏసీబీ అధికారులు ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నారు. పెండింగ్‌లో ఉంచాల్సిన రిజిస్ట్రేషన్లను కూడా పూర్తి చేశారనే ఫిర్యాదులు అందడంతో, ఆయా డాక్యుమెంట్ల వివరాలను సేకరించారు. రేణిగుంట మండలానికి, తిరుపతి జిల్లాకు సంబంధించిన ప్రాంతాలు కాకుండా,

ఇతర రాష్ట్రాల నుంచి లేదా దూర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి గల కారణాలను అధికారులు ఆరా తీస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎలా జరుగుతోంది, ప్రజల నుంచి ఎంత మొత్తంలో రుసుము వసూలు చేస్తున్నారని అంశాలపై ఆరా తీస్తున్నారు. ఏసీబీ దాడులు ప్రారంభం కాగానే, రిజిస్ట్రార్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లోని వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. సాధారణంగా రద్దీగా ఉండే డాక్యుమెంట్ రైటర్ల కార్యాలయాలు, స్టాంప్ వెండర్ల దుకాణాలు అన్నీ హడావుడిగా మూతబడ్డాయి. ముఖ్యంగా లైసెన్స్ లేని దస్తావేజు స్టాంప్ వెండర్లు, డాక్యుమెంట్ రైటర్లు తమ దుకాణాలను తాళాలు వేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో దళారులు, అనధికార వ్యక్తుల పాత్ర ఎంతవరకు ఉందో స్పష్టం అవుతోంది.

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సబ్ రిజిస్ట్రార్ ఆనంద రెడ్డితో పాటు కార్యాలయంలోని ప్రభుత్వ, ప్రైవేటు సిబ్బందిని అధికారులు విచారిస్తున్నారు. దాడులు ముగిసేవరకు కార్యాలయం లోపల, బయట ఎవరినీ అనుమతించడం లేదు. ఈ దాడులకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీబీ అధికారుల రహస్యంగా సాగిస్తున్నారు. గురువారం సాయంత్రం వరకు తనిఖీల ప్రక్రియ కొనసాగుతూనే ఉన్నాయి. ఎలాంటి సమాచారం ప్రకటించలేదు.

## వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్



**గుంతకల్లు – ఆంధ్రనాడు, నవంబర్ 6:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడ తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యవర్గ సమావేశంలో వైయస్ జగన్మోహన్ రెడ్డిని విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ కలవడం జరిగింది. అదేవిధంగా వంశీ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి 17 మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయకుండా వైయస్సార్ విద్యార్థి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కూడా చేస్తాం అని, అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యల పైన కూడా రాజీలేని పోరాటాలు చేస్తామని తెలియజేయడం జరిగింది.

## వై.యస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు దేవరపల్లి నక్కా నారప్ప



**అనంతపురం – ఆంధ్రనాడు, నవంబర్ 6:** అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం వైయస్సార్ విద్యార్థి విభాగం అధ్యక్షులు నక్కా నారప్ప మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శి వంశీ యాదవ్, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ తో కలిసి ఈరోజున తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విద్యార్థి విభాగం రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశానికి హాజరై అనంతరం పార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై. యస్ జగన్మోహన్ రెడ్డిని కలిశామని, ఎన్డీఏ ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలను ఎండగడుతూ విద్యార్థులతో, ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే పార్టీని మరింత బలోపేతం చేస్తూ రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని వారికి దిశా నిర్దేశం చేశారు. గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి నాయకత్వంలో మరోసారి గుంతకల్లులో వైసీపీ జెండాను ఎగరవేసి మిమ్మల్ని తిరిగి ముఖ్యమంత్రిగా చేయటానికి వై. వి. ఆర్ అన్నని ఏమ్మెల్యే గా చేయటానికి సైనికుల్లా ముందుకు సాగి పనిచేస్తామని ఆయనకు తెలియజేసినట్లు పేర్కొన్నారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పవన్




**కార్వేటి నగరం – ఆంధ్రనాడు, నవంబర్ 6:** వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్వేటి నగరం మండలానికి చెందిన నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పవన్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని విద్యార్థుల సమస్యల పై పోరాడాలని సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి విభాగ నాయకులు పాల్గొన్నారు.

## 11 మంది జూదరులకు శిక్ష

**తంబళ్లపల్లి – ఆంధ్రనాడు, నవంబర్ 06:** తంబళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతూ 2021లో పట్టుబడిన 11మంది జూదరులకు తంబళ్లపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయాధికారి ఉమర్ ఫరూక్ ఏడు రోజులు జైలు శిక్ష విదిస్తూ గురువారం తీర్పునిచ్చారు. ఎస్ఐ ఉమా మహేశ్వర రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. తంబళ్లపల్లి మండల పరిధిలో పలువురు పేకాట ఆడుతూ 2023లో పట్టుబడగా 11 మందిపై ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అప్పటి ఎస్ఐ కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ కేసులో పూర్వాపరాలను పరిశీలించిన న్యాయాధికారి నిందితులపై నేరం రుజువు కావడంతో 11 మందికి 7 రోజులు జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికీ రూ. 300జరిమానా విదిస్తూ తీర్పు చెప్పినట్టు తెలిపారు. జరిమానా కట్టని పక్షంలో మరో 30రోజులు అదనంగా సాధారణ జైలు శిక్ష విధించినట్టు జడ్జి తీర్పులో పేర్కొన్నట్టు తెలిపారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**కార్వేటినగరం – ఆంధ్రనాడు, నవంబర్ 6:** కార్వేటినగరం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ పాల్గొంటారని మండల ఎంపీడీవో చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుండి పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తామని మండలంలోని ప్రజలు వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మండల అధికారులు పాల్గొనాలని సూచించారు.

## ఇంటి వద్దకే ముఖ్యమంత్రి సహాయానిధి

**శ్రీకాళహస్తి – ఆంధ్రనాడు, నవంబర్ 06:** శ్రీకాళహస్తి ఏర్పేడు మండలాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం బొజ్జల బృందమ్మ లబ్ధిదారుల ఇళ్ల వద్దకే తీసుకువెళ్లి పంపిణీ చేశారు. ఏర్పేడు మండలంలోని పంగూరు, చిందేపల్లి, సీతారాంపేట, పాతవీరాపురం, గుడిమల్లం, గోవిందవరం, మునగలపాలెం , చెల్లూరు, ముసలిపేడు నుంచి 13 మంది లబ్ధిదారులకు.....అలాగే శ్రీకాళహస్తి మండలంలో ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన చెక్కులను ఇలా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే తీసుకువచ్చి ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ప్రజాసేవలో తాము ఎప్పుడూ వెనకడుగు వేయబోమని చెప్పారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- చల్లపల్లి నరసింహా రెడ్డి**



**తంబళ్లపల్లి – ఆంధ్రనాడు, నవంబర్ 06:** ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి బీజేపీని మరింత బలోపేతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లపల్లి నరసింహా రెడ్డి అన్నారు.గురువారం తంబళ్లపల్లిలో బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలతో ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి కమిటీలు,శక్తి కేంద్రాల ఏర్పాటుపై చర్చించారు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రతి ఇంటా స్వదేశీ-ఇంటింటా స్వదేశీ స్టిక్కర్లను అంటించారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ ఉత్పత్తులనే వినియోగించాలాని, విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు వెంకటరమణ, మాజీ మండలాధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, గోల్డెన్ వ్యాలీ రమణా రెడ్డి, గోపాల్ రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ రెడ్డి, మగ్గాలు లక్ష్మయ్య, సుబ్బయ్య, రాఘవ రెడ్డి, రామస్వామి రెడ్డి, యుగంధర్ రెడ్డి, హరినాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కీలుబొమ్మగా మారిన ఈసీఐ

**అమరావతి, ఆంధ్రనాడు, నవంబర్ 06:**

కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పుడు స్వయం ప్రతిపత్తి సంస్థ కాదని, బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారిందని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మోడీ మోసం మీద, ఎన్నికల సంఘం దగాపై రాహుల్ గాంధీ హైడ్రోజన్ బాంబు పేల్చారన్నారు. ఈ దొంగ ఓట్లు లేకుంటే కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలిచేది అని చెప్పారు. ఎన్నికల సంఘం తన బాధ్యతను విస్మరించి బిజెపి పక్షాన పనిచేస్తోందని మండిపడ్డారు.ఓటర్ జాబితా, సిసిటివి ఫుటేజ్, డిజిటల్ డేటా వంటి ఆధారాలు ఇవ్వకుండా ఎన్నికల సంఘం దాచి పెడుతోందని తెలిపారు. బిజెపికి ఎన్నికల సంఘం మరో ఆర్ఎస్ఎస్ వంటి వ్యవస్థ అని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేపట్టిన 'ఓట్ చోర్ గద్దీ చోర్' ప్రచారానికి ప్రజలు విశేష స్పందన చూపారని చెప్పారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 17.65 లక్షల మంది ప్రజలు సంతకాలు చేసి ఈ ఉద్యమానికి మద్దతు తెలిపారని వివరించారు. ఈ సంతకాలను డిల్లీకి పంపిస్తున్నామని చెప్పారు.

# శ్రీసిటీని సందర్శించిన ఏపీ ఎన్నికల కమిషనర్




**శ్రీ సిటీ – ఆంధ్రనాడు, నవంబర్ 06:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ, కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి అజయ్ ప్రకాశ్ సాహ్నీతో కలిసి గురువారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. రవీంద్ర సన్నారెడ్డి ఆమెకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు. పరిశ్రమల అభివృద్ధితో పాటు "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమానికి సహకారం, ఉపాధి సృష్టి, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిలో శ్రీసిటీ కీలక పాత్రను వివరించారు. గతంలో అజయ్ సాహ్నీ విలువైన సూచనలతో సాంకేతిక, తయారీ రంగాల్లో శ్రీసిటీకి నూతనోత్సాహం తెచ్చిందని డాక్టర్.సన్నారెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆమె చొరవతో ట్రిపుల్ - శ్రీసిటీలో జ్ఞాన్ సర్కిల్ వెంచర్స్ స్థాపన, ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ అభివృద్ధి శ్రీసిటీ ప్రగతిలో మైలురాళ్లుగా పేర్కొన్నారు. శ్రీ సిటీ పెట్టుబడుల అనుకూల వాతావరణం, ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలను నీలం సాహ్నీ ప్రశంసించారు. అంతర్జాతీయ వ్యాపార కేంద్రంగా శ్రీసిటీ అభివృద్ధి చెందడం ఆనందంగా వుందన్న ఆమె, ఇందులో భాగస్వామ్యులైన వారందరికీ అభినందనలు తెలిపారు. శ్రీసిటితో తన సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకున్న ప్రకాశ్ సాహ్నీ, ఈ సందర్శన ఎంతో మధురానుభూతిని మిగిల్చిందన్నారు. శ్రీసిటీ ప్రగతి ప్రయాణం ఇతర పారిశ్రామికవేత్తలకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. ఈ పర్యటనలో భాగంగా అతిథులు శ్రీసిటీ పరిసరాలతో పాటు ఆల్స్టమ్, హంటర్ డగ్లస్ పరిశ్రమలను సందర్శించారు.

# ముంపు బాధితులకు అండగా టీడీపీ

**- ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి**

**- ఆహారపు ప్యాకెట్లు పంపిణీ - నష్టపరిహారంపై భరోసా**



**కేవీబీ పురం – ఆంధ్రనాడు, నవంబర్ 6:** పాతపాలెం పరిధిలో పెద్ద రాయల చెరువుకు గండి పడటంతో ముంపు ప్రభావానికి లోనైన ప్రజలను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ సత్యవేడు నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి బాధితులకు అండగా నిలిచారు. గ్రామాల్లో ఇళ్లకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ముంపులో ఇరుక్కుపోయిన పాతపాలెం, ఆది అరుంధతి వాడా ప్రజలకు ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రకృతి విపత్తు కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తరఫున ఇవ్వాల్సిన నష్టపరిహారం వేగంగా అందేలా ప్రయత్నిస్తాం. బాధిత కుటుంబాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు మీ వెంటే తెలుగుదేశం పార్టీ నిలుస్తుందని అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మునస్వామి యాదవ్, టీడీపీ నాయకులు వాసు నాయుడు, సుదర్శన్ నాయుడు, చందు, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌కెవిబి పేట గ్రామంలో వెలగని వీధి దీపాలు




**కార్వేటినగరం – ఆంధ్రనాడు, నవంబర్ 6:** మండల పరిధిలోని ఆర్ కె వి బి పేట గ్రామంలో వీధి దీపాలు వెలగక ప్రజల అవస్థలు పడుతున్నారు. చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి ఇందిరా కాలనీ బస్టాప్ వద్ద నుండి సచివాలయం వరకు సుమారు 15 పైగా విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. అయితే గత కొన్ని నెలలుగా వీధి దీపాలు వెలగక ప్రజలకు నిత్యం అవస్థలు తప్పడం లేదు. బస్టాప్ వద్ద లైట్లు వెలగక బస్ దిగినప్పుడు ప్రయాణికులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇదే సమస్యను జిల్లా అధికారులకు కూడా గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. అయితే కొన్ని చోట్ల మాత్రమే కొత్త విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. అవి రెండు రోజులకే పని చేయకుండా పోయాయి. వీధి దీపాల మరమ్మత్తుల కొరకు బిల్లులు మాత్రం పెడుతున్నారు కానీ లైట్లు వెలగడం లేదని దీనిపైన మండల అధికారులు విచారణ చేపట్టాలని స్థానికుల కోరుతున్నారు. రెండు రోజుల క్రితం గ్రామంలో ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా స్థానిక మహిళలు ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అయినా పంచాయతీ అధికారులు సమస్యను పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. మండల అధికారులు స్పందించి వీధిదీపాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాత



**శాంతిపురం – ఆంధ్రనాడు, నవంబర్ 6:** మండల పరిధిలోని రాళ్ళబూదుగూరు గ్రామపంచాయతీ లో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.పీ.ఆర్.కుమార్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శి శివ శంకరయ్య, సర్పంచ్ లక్ష్మి మురుగేష్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై కళాజాత రూపంలో అవగాహన కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కళాకారుల చేత పాటల ద్వారా నృత్యాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్ ఎస్ మని, జయరాజ్, కుమార్, శివన్న, నారాయణ, పలువురు నాయకులు, గ్రామస్థులు,కళా బృందం సభ్యులు పాల్గొన్నారు.

Printed, Published Edited and Owned by M.HARIBABU, Printed at AKSHARA PRINTERS, 1st Floor, SSS Complex, Air Bypass Road, Tirupati Town, Tirupati District, A.P.,
Published at AKSHARA PUBLICATIONS, Tirupati, Editor : M.Hari Babu , Cell : 9490400684, RNI: 2009/28733